## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:134 | మంగళవారం డిసెంబర్ 9 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ‘బంకిం దా కాదు.. బంకిం బాబు’:

### ప్రధాని ప్రసంగానికి అడ్డుపడిన తృణమూల్ ఎంపీ

- వందేమాతరం గేయ రచయిత బంకించంద్ర ఛటర్జీ గురించి పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగిస్తుండగా ఈ ఘటన జరిగింది.
- ప్రధాని మోదీ ఆయనను పలుమార్లు బంకిం దా (దాదా) అని సంబోధించారు.
- దీనిపై తృణమూల్ ఎంపీ సౌగత్ రాయ్ అభ్యంతరం వ్యక్తం చేశారు.
- బెంగాలీలో ‘దా’ అనేది సోదరుడిని సంబోధించడానికి వాడతారని, సాంస్కృతిక దిగ్గజానికి ఆ పదం సరికాదని పేర్కొన్నారు.



వందేమాతరం పై చర్చ సందర్భంగా పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగిస్తుండగా ఓ ఆసక్తికర ఘటన చోటుచేసుకొంది. వందేమాతరం గేయ రచయిత బంకించంద్ర ఛటర్జీని ప్రధాని బంకిం దా (దాదా) అని పలుమార్లు సంబోధించారు. అదే సమయంలో తృణమూల్ ఎంపీ సౌగత్ రాయ్ ప్రధాని ‘దా’ అని సంబోధించడంపై అభ్యంతరం చెప్పారు. సోదరుడు అనే సంబోధించేందుకు బెంగాలీ భాషలో ‘దా’ అని వాడతారని.. సాంస్కృతిక దిగ్గజానికి అటువంటి పదం వాడటం సరికాదని పేర్కొన్నారు. ‘బంకిం బాబు’ అని ప్రధాని సంబోధించాలని సూచించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ప్రధాని వెంటనే స్పందించారు. ఇకనుంచి బంకిం బాబు అనే సంబోధిస్తానని వెల్లడించారు. పేజి 2లో


## కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం

- దేశవ్యాప్తంగా వందలాది విమానాల రద్దు
- విమానాశ్రయాల్లో ప్రయాణికుల పడిగాపులు




దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం కొనసాగుతోంది. వరుసగా ఏడో రోజు సోమవారం కూడా దేశవ్యాప్తంగా వందలాది విమానాలు రద్దయ్యాయి. ఢిల్లీ, ముంబై, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, కోల్‌కతా, జైపూర్, శ్రీనగర్ సహా పలు ఎయిర్‌పోర్టుల్లో విమానాలు రద్దయ్యాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎయిర్ పోర్టుల్లో పడిగాపులు పడుతున్నారు. సోమవారం ఉదయం ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషన్ ఎయిర్‌పోర్టులో మొత్తం 134 విమానాలు రద్దయ్యాయి. అందులో 75 డిపార్చర్స్ కాగా, 59 అరైవల్స్ ఉన్నాయి. బెంగళూరులోని కంపెగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో 127 (65 అరైవల్స్, 62 డిపార్చర్స్), పేజి 2లో

## వైకాపా పాలన దెబ్బతో.. ఏపీ బ్రాండ్ దెబ్బతింది: సీఎం చంద్రబాబు



అమరావతి: గతంలో ఐదేళ్లపాటు అభివృద్ధి ఆగిపోయిందని, ఆదాయం తగ్గిపోయిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.

- గత ఐదేళ్లలో అభివృద్ధి ఆగిపోయిందని మరియు ఆదాయం తగ్గిపోయిందని అన్నారు.
- వైకాపా పాలన దెబ్బతో ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బతిన్నది అని విమర్శించారు.
- వారి “దారుణాల వల్ల” కొన్ని కంపెనీలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయని పేర్కొన్నారు.
- కేంద్ర పథకాల్లో అవకతవకలకు పాల్పడ్డారని, కేంద్ర నిధులను ఇతర పథకాలకు మళ్లించారని ఆరోపించారు.

ప్రస్తుతం ఓ వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ.. ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం కేంద్ర పథకాల్లో అవకతవకలకు పాల్పడిందని, కేంద్ర నిధులను ఇతర పథకాలకు మళ్లించిందని అన్నారు.“ పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల కోసం గతంలో రూ.9వేల కోట్లు ఖర్చు చేశారు. ఇప్పుడు విద్యుత్ ఛార్జీలు పెంచకుండానే విద్యుత్ రంగాన్ని సమర్థంగా నిలబెడుతున్నాం. వచ్చే ఏడాది కూడా విద్యుత్ రంగంలో సమర్థత పెంచుకుంటాం. వైకాపా పాలన దెబ్బకు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బతిన్నది. ఆ పార్టీ చేసిన దారుణాల వల్ల కొన్ని కంపెనీలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయి. ఇప్పుడు అన్ని వ్యవస్థలను చక్కదిద్దుతూ అభివృద్ధి కొనసాగిస్తున్నాం. సాగు నీటి పంట గుంటలు తవ్వడంతోపాటు, చెక్ డ్యామ్‌లు కట్టాం. ఇంగ్లీష్ మీడియం పేరుతో విద్యా వ్యవస్థలో కూడా గతంలో డ్రామాలు చేశారు. విద్యా వ్యవస్థలోని బిల్లులు అన్నీ పెండింగ్‌లో పెట్టారు. వైకాపా ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చి వెళ్లింది” అని చంద్రబాబు దుయ్యబట్టారు.“ ప్రతి త్రైమాసిక, ఆర్థిక ఏడాది రాష్ట్ర స్థూల ఉత్పత్తి పర్యవేక్షిస్తున్నాం. ప్రజల కోసం ఎంత కష్టమైనా సరే బాధ్యత తీసుకొని అభివృద్ధి చేస్తాం. ఆస్తులు, భవిష్యత్ ఆదాయాన్ని తాకట్టు పెట్టి గతంలో అప్పులు తెచ్చారు. మూలధన వ్యయం చేయకపోవడంతో గతంలో ప్రాజెక్టులు ముందుకెళ్లలేదు. పేజి 2లో

## ఇండిగో సంక్షోభాన్ని తేలిగ్గా తీసుకోవడం లేదు: రాజ్యసభలో రామ్మోహన్ నాయుడు



‘ఇండిగో సంక్షోభం’ నేపథ్యంలో పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు సోమవారం పార్లమెంట్‌లో ఓ ప్రకటన చేశారు . విమానయాన సిబ్బంది పని గంటలపై పరిమితులకు సంబంధించిన నిబంధనలను ఇండిగో సరిగా అమలుచేయకపోవడమే సర్వీసుల రద్దుకు దారితీసిందని వెల్లడించారు. ఏవియేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సాఫ్ట్‌వేర్ ఈ అంతరాయాలకు కారణం కాదని తెలిపారు. పేజి 2లో

## తెలంగాణలో ట్రంప్‌మీడియా టెక్నాలజీస్ భారీ పెట్టుబడులు



2లో

## సత్యవర్ధన్ కిడ్నాప్ కేసు నిందితుడు కొమ్మ కోట్లకు రిమాండ్



విజయవాడ: దళిత యువకుడు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో లొంగిపోయిన నిందితుడు కొమ్మా కోటేశ్వరరావు ఎలియాస్ కొమ్మా కోట్లుకు ఎస్సీ, ఎస్టీ కేసులను విచారించే కోర్టు ఈనెల 15 వరకు రిమాండ్ విధించింది. నిందితుడిని నెల్లూరు జైలుకు తరలించాలని ఆదేశించింది. పేజి 2లో

## పెట్టుబడులు అంటూ ఊదరగొట్టిన బాబు




- సిఎం అయిన నాటి నుంచీ ఇదే వరస
- పెట్టుబలు పేరుతో ప్రజలకు కుచ్చుటోపి
- సిపిఎం పొలిట్ బ్యూరోసభ్యులు బివిరాఘవులు ఎద్దేవా

రాష్ట్రం పారిశ్రామికంగా శరవేగంగా ముందుకెళ్లిపోతుందని రూ.లక్షల కోట్లు పెట్టుబడులు, లక్షల ఉద్యోగాలంటూ చంద్రబాబు ప్రభుత్వం కబుర్లు ఎక్కువగా చెప్పి అందుకు తగ్గట్టు కార్యాచరణ లేకుండా వ్యవహరిస్తుందని సిపిఎం పొలిట్ బ్యూరోసభ్యులు బివిరాఘవులు ఎద్దేవా చేశారు. ఈ కబుర్లు ఈనాటివి కావని సిఐఐ సమ్మిట్లతో రూ.లక్షల కోట్లు వచ్చి పడిపోతున్నాయని చంద్రబాబు ముఖ్యమంత్రిగా తొలినుంచీ ఇవే చెబుతున్నారన్నారు. విశాఖలోని జగదాంబ సిఐటియూ కార్యాలయంలో సోమవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె లోకనాథం, విశాఖ జిల్లా కార్యదర్శి ఎం జగ్గనాయుడు సంయుక్త ఆధ్వర్యాన నిర్వహించిన మీడియా సమావేశంలో రాఘవులు మాట్లాడారు. పేజి 2లో

## ఒక్కరోజులో 7 లక్షల కోట్లు ఆవిరి.. భారీ నష్టాలకు కారణమేంటి?



2లో

# హైదరాబాద్ దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం

**ఐటి, ఇన్నోవేషన్, ఫార్మా, ఏరోస్పేస్ టెక్నాలీజలకు కేంద్రం**

**హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీనిపెంచేందుకు కలసికట్టుగా కృషి**

**రాష్ట్రాల సహకారంతోనే వికసిత భారత్ కల సాకారం**

**ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరణ**

**తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**




హైదరాబాద్ కేవలం ఓ రాష్ట్రానికి రాజధాని నగరం కాదు.. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఐటీ హబ్‌గా, ఇన్నొవేషన్ కారిడార్‌గా, ఫార్మాసూటికల్ క్యాపిటల్‌గా, ఏరోస్పేస్ టెక్నాలజీ సెంటర్‌గా వర్ధిల్లుతోంది. ఈ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని మరింత పెంచేందుకు అందరమూ కలిసి కట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. 2047 నాటికి మన దేశం వికసిత భారత్‌గా వెలుగొందాలని తరచూ ప్రధాని మోదీ పిలుపునిస్తూ ఉంటారు. అయితే రాష్ట్రాల సహకారంతోనే ఈ కల సాకారమవుతుందని ఆయన అన్నారు. హైదరాబాద్ వేదికగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా మొదలైంది. ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అనేక విషయాలపై మాట్లాడారు. హైదరాబాద్ నగరం అంటేనే సాంకేతికతో సంప్రదాయం, శాస్త్ర పరిజ్ఞానంతో ఆధ్యాత్మికత, వారసత్వ సంపదతో సృజనాత్మకత కలగలిసి ఉంటాయని అన్నారు. తెలంగాణ ఏర్పడిన 2014లోనే మార్పు, పారదర్శకత నినాదంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. ఆయన అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరించింది. పేదరిక నిర్మూలన, డిజిటల్ సాధికారత, వడివడిగా మౌలికవసతుల కల్పన, రైతుల సంక్షేమం, స్టార్టప్స్ కు ప్రోత్సాహం ఇలా అన్ని రంగాల్లో ముమ్మందుకు సాగిపోతోందన్నారు. పరిశ్రమలను, స్టార్టప్స్ ను, టాలెంట్ ను, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే విషయంలో రాష్ట్రాలు పోటీ పడాలి. రాష్ట్రాల మధ్య సుహృద్భావ పోటీతోనే ప్రమాణాలు పెరగడంతో పాటు సంస్కరణలకు వీలు కలుగుతుందని.. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు. 2014 నుంచి 25 వరకు 748.78 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి. అంతకుముందు దశాబ్దంతో పోలిస్తే ఏకంగా 143 శాతం వృద్ధి నమోదు కావడం విశేషం. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, అవినీతి రహిత పాలన పెరిగింది. దీంతో పెట్టబడిదారుల్లో నమ్మకం పెరిగింది. భారత్‌ను పెట్టుబడులకు సురక్షితమైన దేశంగా అంతర్జాతీయ పెట్టుబడిదారులు భావిస్తున్నారు. 'ఆత్మ నిర్భర్ భారత్', 'మేకిన్ ఇండియా' ద్వారా భారత్ మొబైల్ ఫోన్ల తయారీ రంగంలో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా అవతరించింది. 2014లో రెండు యూనిట్లు ఉండగా.. ఇప్పుడు ఆ సంఖ్య ఏకంగా 300 యూనిట్లకు పెరిగింది. రక్షణ రంగం ఎగుమతులు 2013-14లో రూ.686 కోట్లు ఉండగా, ఇప్పుడు 34 రెట్లు పెరిగి ఏకంగా రూ.23,622 కోట్లకు ఎగబాకాయి. ఆపరేషనల్ ఎయిర్ పోర్టులు 2014లో 74 ఉండగా, ఇప్పుడు అది రెట్టింపై 160కి పెరిగాయి. రైల్వే క్యాపిటల్ పెట్టుబడులు, మెట్రో నెట్ వర్క్ భారీగా పెరిగాయి. గత పదేళ్లలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉంది. గ్లోబల్ నార్త్, గ్లోబల్ సౌత్ కు మధ్య వారధిగా, పెద్దన్న పాత్ర పోషిస్తోందని వివరించారు. 2014 నుంచి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పన్నుల, గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిక పథకాలు, కేంద్ర ప్రభుత్వ పథకాల రూపంలో రూ.10 లక్షల కోట్లకు పైగా నిధులను అందించింది. తెలంగాణలో జాతీయ రహదారుల అభివృద్ధికి రూ.1.5 లక్షల కోట్లు కేటాయించి, కారిడార్లు, రహదారుల విస్తరణ, నూతన జాతీయ రహదారులు, ఎకనామిక్ కారిడార్లను కేంద్ర ప్రభుత్వం నిర్మించిందన్నారు. రైల్వే కొత్త లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్ పనులు, ఎలక్ట్రిఫికేషన్, సిగ్నలింగ్ వంటి పనుల కోసం రూ.32 వేల కోట్లు కేటాయించింది. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద తెలంగాణలో రూ.2,500 కోట్లతో 42 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోంది. రూ.521 కోట్లతో కాజీపేటలో రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ తొలి దశ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి. రామగుండంలో రూ.11 వేల కోట్లతో ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల కొత్త థర్మల్ పవర్ ఎ÷–లాంటు నిర్మించాం. మరో 2400 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఎ÷–లాంట్లు నిర్మించేందుకు ఎన్టీపీసీ సిద్ధంగా ఉందని ఆయన చెప్పుకొచ్చారు. వరంగల్ లో పీఎం మిత్ర టెక్స్ టైల్ పార్కు ద్వారా లక్ష మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి. రూ.2300 కోట్లతో జహీరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ ను అభివృద్ధి చేస్తున్నాం. ఎయిమ్స్ బీబీనగర్, ఐఐటీ హైదరాబాద్, డీఆర్ డీవో, హెచ్‌ఏఎల్, బీడీఎల్, మిదాని వంటి ప్రతిష్టాత్మకమైన సంస్థలు హైదరాబాద్ లో ఉన్నాయి. ఇవన్నీ కూడా తెలంగాణను దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ప్రస్తుతం దేశంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఉంది. త్వరలోనే మూడో స్థానానికి ఎగబాకుతుందనడంలో సందేహం లేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది. ఈ సదస్సు ద్వారా తెలంగాణకు ముఖ్యంగా హైదరాబాద్ కు మరిన్ని పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# వైకాపా పాలన దెబ్బతో..

## ఏపీ బ్రాండ్ దెబ్బతింది: సీఎం చంద్రబాబు

**మొదటి పేజీ తరువాయి**

కూటమి అధికారంలోకి వచ్చాకే స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రాజెక్టులపై మూలధన వ్యయం పెంచి ప్రాజెక్టులు చేపట్టాం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజల చేతుల్లోకి పాలన తీసుకెళ్లాం. వైకాపా హయాంలో పీపీఏల రద్దుతో విద్యుత్ వాడకుండానే రూ.9 వేల కోట్లు వ్యయం చేశారు. కక్షపూరిత రాజకీయాలతో గత పాలకు ప్రజాధనాన్ని వృథా చేశారు. 2014-19 మధ్య 13.5 శాతంగా వృద్ధిరేటు ఉండేది. 2019-24 మధ్య కాలంలో అది 10.32 శాతానికి పడిపోయింది. విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సంస్కరణలు తెచ్చాం. పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నాం" అని చంద్రబాబు తెలిపారు.

# తెలంగాణలో ట్రంప్‌మీడియా టెక్నాలజీస్ భారీ పెట్టుబడులు

**మొదటి పేజీ తరువాయి**

హైదరాబాద్: తెలంగాణలో ట్రంప్ మీడియా టెక్నాలజీస్ సంస్థ భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. ఫ్యూచర్‌సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ గ్లోబల్ రైజింగ్ సమిట్ వేదికగా సంస్థ డైరెక్టర్ ఎరిక్ ఈ మేరకు ప్రకటించారు. వచ్చే పదేళ్లలో రూ.లక్ష కోట్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు వెల్లడించారు.

**తెలంగాణ విజన్‌లో భాగస్వాములయ్యేందుకు సిద్ధం: సీఐఐ మాజీ ఛైర్మన్**

ఫ్యూచర్ సిటీ పేరుతో కొత్త నగరం ఆలోచన అభినందనీయమని సీఐఐ మాజీ ఛైర్మన్ దినేశ్ అన్నారు. తెలంగాణ ఇప్పటికే వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా ఉందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థలను ఒకే వేదికపైకి రప్పించడం గొప్ప విషయమని, తెలంగాణ విజన్‌లో భాగస్వాములయ్యేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

**రూ.25వేల కోట్లతో గ్రీన్ డేటా సెంటర్: కరణ్ అదానీ**

తెలంగాణ విజన్‌ను ఈ సమిట్ ప్రతిబింబిస్తోందని అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ ఎండీ కరణ్ అదానీ అన్నారు. తెలంగాణలో ఇప్పటికే అదానీ గ్రూప్ పెట్టుబడులు పెట్టిందని చెప్పారు. " గ్రీన్ డేటా సెంటర్స్, రెన్యువబుల్ ఎనర్జీలో ఇప్పటికే పెట్టుబడులు పెడుతున్నాం. సిమెంట్ రంగంలో కూడా అదానీ గ్రూప్ పెట్టుబడులు పెడుతోంది. డిఫెన్స్, ఏరోస్పేస్ పార్క్‌ను ఏర్పాటు చేసింది.

దేశంలో తొలిసారిగా యూఏవీ టెక్నాలజీ హైదరాబాద్‌లో రూపొందిస్తున్నాం. హైదరాబాద్‌లో తయారయ్యే యూవీలను సైన్యానికి అందిస్తాం. ప్రపంచమార్కెట్‌లోనూ విక్రయిస్తాం. రూ.25వేల కోట్లతో 48 మెగావాట్ల గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తాం. లాజిస్టిక్స్‌లో రాష్ట్రాన్ని అగ్రపథాన నిలిపేందుకు అదానీ గ్రూప్ ప్రయత్నిస్తోంది. రూ.4వేల కోట్లతో రహదారి సౌకర్యాలు కల్పించనున్నాం. రాష్ట్రంలో జిల్లాలను కలిపే రహదారులను అదానీ గ్రూప్ నిర్మిస్తోంది. రూ.2వేల కోట్లతో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేసింది" అని కరణ్ అదానీ పేర్కొన్నారు.

# ఒక్కరోజులో 7 లక్షల కోట్లు ఆవిరి.. భారీ నష్టాలకు కారణమేంటి?

**మొదటి పేజీ తరువాయి**

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. విదేశీ మదుపర్ల అమ్మకాలు, రూపాయి బలహీనత కారణంగా ప్రధాన షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. స్మాల్, మిడ్‌క్యాప్ సూచీలూ భారీగా (దాదాపు 2 శాతం) పతనమయ్యాయి. దీనికితోడు యూఎస్ ఫెడ్ వడ్డీ రేట్ల ప్రకటన నేపథ్యంలో మదుపర్లలో అప్రమత్తత కనిపించింది. దీంతో ఓ దశలో సెన్సెక్స్ 800 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ మళ్లీ 26వేల మార్కు దిగువకు చేరింది. బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.7 లక్షల కోట్లపైనే ఆవిరై రూ.463 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 85,624.84 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 85,712.37) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 84,875.59 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 609.68 పాయింట్ల నష్టంతో 85,102.69 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 225.90 పాయింట్ల నష్టంతో 25,960.55 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.09గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ మినహా మిగిలిన షేర్లూ నష్టాల్లో ముగిశాయి. బీఈఎల్, ఎటెర్నెల్, ట్రెంట్, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్ ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 63 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 4208 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

**కారణాలు ఇవీ..**

అమెరికా ఫెడరల్ రిజర్వ్ డిసెంబర్ 10న వడ్డీ రేట్లపై తన నిర్ణయాన్ని ప్రకటించనుంది. ఈసారి 25 బేసిస్ పాయింట్ల మేర కోత ఉండొచ్చని అనలిస్టులు అంచనా వేస్తున్నారు. అందుకు విరుద్ధంగా నిర్ణయం వెలువడితే స్టాక్ మార్కెట్‌పై ఒత్తిడి పడుతుందన్న కారణంతో రిటైల్ ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగినట్లు తెలుస్తోంది.

భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఒక్క డిసెంబర్ 5నే రూ.439 కోట్లను ఉపసంహరించుకోగా.. డిసెంబర్‌లో ఇప్పటి వరకు రూ.6,584 కోట్ల విలువైన స్టాక్స్‌ను విక్రయించారు.

రూపాయి విలువ పతనం కూడా మన మార్కెట్లపై ప్రభావం చూపింది. పెరుగుతున్న క్రూడాయిల్ ధరలు, విదేశీ నిధులు తరలిపోవడం వంటి కారణాలతో డాలరుతో పోలిస్తే రూ.90 పైనే ట్రేడవుతోంది. సుదీర్ఘకాలంపాటు ఇదే పతనం కొనసాగితే మన ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

భారత్- అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై ఇప్పటి వరకు ఎలాంటి పురోగతీ లేకపోవడమూ మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.

మరోవైపు జపాన్ ప్రభుత్వ బాండ్లపై రాబడి సరికొత్త గరిష్ఠాలకు చేరింది. దీంతో యెన్ క్యారీట్రేడ్ తిరోగమన బాట పడుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. జపాన్‌లో బాండ్లపై రాబడి పెరుగుదల వల్ల భారత్ వంటి వర్ధమాన దేశాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని అనలిస్టులు పేర్కొంటున్నారు.

# కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం

**మొదటి పేజీ తరువాయి**

హైదరాబాద్‌లో 77 (38 అరైవల్స్, 39 డిపార్చర్స్), చెన్నైలో 71, అహ్మదాబాద్‌లో 20, వైజాగ్‌లో ఏడు, ముంబై, కోల్‌కతా, శ్రీనగర్‌లోనూ పదుల సంఖ్యలో విమానాలు రద్దయ్యాయి. మొత్తంగా సోమవారం ఉదయం 9:30 గంటల సమయానికి దేశ వ్యాప్తంగా 360 ఇండిగో విమానాలు రద్దు అయ్యాయి. ఆదివారం ఏకంగా 650 విమానాలు రద్దు చేయగా, మొత్తం 2,300 విమానాలకు 1,650 నడిపినట్టు ఆ ఇండిగో ఒక ప్రకటనలో తెలిపింది. డిసెంబర్ 10వ తేదీ నాటికి రాకపోకలను స్థిరీకరిస్తామని పేర్కొంది. విమానాల రాకపోకలను సాధారణ స్థితికి తేవడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని తెలిపింది. మరోవైపు రోజూ వందలాది విమానాల రద్దు, ఆలస్యంతో వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వేలాది మంది ఎయిర్‌పోర్టుల్లో పడిగాపులు కాయడం కన్పించింది. తమ విమానాలు ఎప్పుడు పునరుద్ధరిస్తారో తెలియక నిస్సహాయంగా ఎదురుచూస్తున్నారు. తాము వివరాలు అడిగినా ఇండిగో సిబ్బంది పూర్తి సమాచారం అందజేయడం లేదని, వారి స్పందన చూసి విసిగివేసారిపోయామని పలువురు ప్రయాణికులు అసహనం వ్యక్తం చేశారు.

దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం కారణంగా ప్రయాణికులు నానాయాతన పడుతున్నారు. వరుసగా ఏడో రోజూ విమానాల రద్దయ్యాయి. సోమవారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో 112 సర్వీసులను ఇండిగో రద్దు చేసింది. ఇందులో హైదరాబాద్‌కు రావాల్సిన 58 సర్వీసులు ఉండగా, ఇక్కడి నుంచి వెళ్లాల్సిన 54 విమానాలు ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. విమానాల రద్దుతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు విశాఖపట్నం నుంచి 7 విమానాలను ఇండిగో రద్దు చేసింది. వీటిలో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీకి వెళ్లాల్సిన విమానాలు ఉన్నాయి. అదేవిధంగా అహ్మదాబాద్ నుంచి రాకపోకలు సాగించే 18 విమానాలు రద్దయ్యాయి. కాగా, ప్రయాణికులకు ఢిల్లీ ఎయిర్‌పోర్టు అడ్వైజరీ జారీ జారీచేసింది. సోమవారం కూడా ఇండిగో విమానాలు ఆలస్యంగా నడిచే అవకాశం ఉందని తెలిపింది. ఎయిర్‌పోర్టుకు వచ్చే ముందు స్టేటస్ చెక్ చేసుకోవాలని సూచించింది. అయితే ఢిల్లీ విమానాశ్రయంలో ఇప్పటివరకు మొత్తం 134 విమానాలను ఇండిగో రద్దు చేసింది. ఇందులో రావాల్సినవి 59 ఉండగా, వెళ్లాల్సినవి 75 ఉన్నాయి.

# ఇండిగో సంక్షోభాన్ని తేలిగ్గా తీసుకోవడం లేదు: రాజ్యసభలో రామ్మోహన్ నాయుడు

**మొదటి పేజీ తరువాయి**

"ఇండిగో నిర్వహణ వైఫల్యమే ప్రస్తుత పరిస్థితులకు దారితీసింది. సిబ్బందికి సంబంధించిన రోస్టరింగ్ విధానాన్ని సరిగా అమలుచేయలేదు. ఈ వైఫల్యానికి ఏఎంఎస్‌ఎస్ సిస్టమ్ కారణం కాదు. డిసెంబర్ ఒకటిన రోస్టరింగ్ నిబంధనలకు సంబంధించి ఇండిగోతో సమావేశం నిర్వహించాం. ఆ సంస్థ ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలపై మేం స్పష్టత ఇచ్చాం. అప్పుడు వారు ఎలాంటి సమస్యలను ప్రస్తావించలేదు. ఇక సమస్యను పరిష్కరించేందుకు ఎయిర్‌లైన్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం కొన్ని రోజులుగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న తీవ్ర అంతరాయానికి చింతిస్తున్నాను. ఈ సమస్యను మేం తేలిగ్గా తీసుకోలేదు. ఇప్పటికే దర్యాప్తునకు ఆదేశించాం. భవిష్యత్తులో ఇతర ఎయిర్‌లైన్స్ నుంచి ఇలాంటివి పునరావృతం కాకుండా మా చర్యలు ఉండనున్నాయి. భారతదేశంలో కొత్త విమానయాన సంస్థ ప్రారంభం కావడానికి ఇదే మంచి తరుణం. పోటీ సంస్థలు ఏర్పాటయ్యేలా చర్చలు జరపనున్నాం" అని మంత్రి రాజ్యసభలో మాట్లాడారు. ఈ రోజు పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాగానే ఇండిగో సంక్షోభంపై చర్చ జరపాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే మంత్రి స్పందన వచ్చింది.

ప్రయాణికులకు ఊరట.. ఎకానమీ క్లాస్ టికెట్ల ధరలపై పరిమితి: ఎయిర్ ఇండియా

ఇదిలాఉంటే.. ఇండిగో వ్యవహారంపై కేంద్రం ఇప్పటికే ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. కొద్దిరోజులుగా సేవల్లో అంతరాయానికి గల కారణాలను విచారించనుంది. బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. మొత్తం నలుగురు సభ్యులతో కూడిన కమిటీని పౌర విమానయాన శాఖ ఏర్పాటుచేసింది. ఈ కమిటీలో డీజీసీఏ జాయింట్ డైరెక్టర్ సంజయ్ కె.బ్రహ్మనే, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అమిత్ గుప్తా, సీనియర్ ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ కెప్టెన్ కపిల్ మాన్‌గ్లిక్, ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ లోకేష్ రాంపాల్ ఉన్నారు. వీరు భవిష్యత్తులో ఎలాంటి అంతరాయాలు చోటుచేసుకోకుండా కొన్ని సిఫార్సులు కూడా చేయనున్నారు.

# 'బంకిం దా కాదు.. బంకిం బాబు':

**మొదటి పేజీ తరువాయి**

తన పొరబాటును సరిచేసినందుకు సౌగత్‌రాయ్‌కు ధన్యవాదాలు చెబుతూ.. "నేను మిమ్మల్ని దాదా అని సంబోధించవచ్చా..? లేదా దానిపై కూడా ఏమైనా అభ్యంతరాలున్నాయా..?" అని సరదాగా ప్రశ్నించారు.

భారతీయుల శక్తిని తెలియజేసిన గేయం.. వందేమాతరం: మోదీ

సోమవారం నాటి చర్చలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీ పాల్గొనలేదు. దీంతో ఎంపీ గౌరవ్ గొగొయ్ ప్రతిపక్షాల తరపున చర్చను ప్రారంభించారు. అయితే రాహుల్ గైర్హాజరు కావడాన్ని భాజపా నేత సీఆర్ కేశవన్ తప్పుపట్టారు.

# పెట్టుబడులు అంటూ ఊదరగొట్టిన బాబు

**మొదటి పేజీ తరువాయి**

గతంలో వేల ఎకరాల భూములను రైతుల నుంచి తీసుకున్న కార్పొరేట్ల వల్ల ఏం ఒరిగిందని ఆ భూముల్లో గడ్డి తుప్పలు మాత్రమే మొలిచాయని ఏ పరిశ్రమా రాలేదని వ్యాఖ్యానించారు. భూముల కోసం తప్ప పెట్టుబడి ఆసక్తి కనిపించడం లేదన్నారు. పైగా దేశంలోనే విదేశీ పెట్టుబడులు గడచిన 2 ఏళ్లలో రాష్ట్రానికి వచ్చిందేమీ లేదన్నారు. ఐటి మంత్రి లోకేష్ కూడా గడచిన 17 నెలల్లో రూ.20లక్షల కోట్లు పెట్టుబడులను ఆకర్షించామనడం ఈ డబ్బంతా ఎక్కడికి వెళ్లిపోయిందో చెప్పాలని నికరమైన కార్యాచరణ బదులు ఊదరగొట్టడం బాబు, పవన్, లోకేష్‌కు అలవాటుగా మారిందని రాఘవులు వ్యాఖ్యానించారు. 2014-2024 మధ్యకాలంలో రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చింది 1.2 బిలియన్ డార్లేనన్నారు. రాగల 5ఏళ్లలో అంటే 2024-2029నాటికి 500 బిలియన్‌లు వస్తాయన్న ప్రచారం 'హెచ్చులు'గా కొట్టిపారేశారు. భూములు తీసుకోడానికి ఊదరగొట్టడం తప్ప ఇంకేమీ కాదన్నారు. 20ఏళ్ల క్రితం రైతుల నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలో ఆదానీ కోసం 2800 ఎకరాలు, కాకినాడలో సెజ్‌ల కోసం 10వేల ఎకరాలు, అనంతపురంలో 8వేల ఎకరాలు లేపాక్షి కోసం, ప్రకాశం జిల్లా వినుకొండలో 30వేల ఎకరాలు ఇచ్చిన సంగతిని ఉటంకిస్తూ ఈ భూములన్నీ పెట్టుబడిదారుల స్పెక్యులేషన్ వ్యాపారానికి వాడుకున్నారు తప్ప ఈ ప్రాంతాల్లో ఏ పరిశ్రమ వచ్చిందని, భూములిచ్చిన రైతులకు ఏం పరిహారం ఇచ్చారంటూ ప్రశ్నించారు. డేటా సెంటర్లు అవసరమే కాని అందులో వచ్చే ఉద్యోగాలు 300 కంటే మించవని, గూగుల్‌కి చౌకగా నీరు, విద్యుత్ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు పేరుతో గాలి, నీరు వారి ప్రయోజనం కోసం తప్ప ఉపాధి కల్పించేవి కాదన్నారు.

# నాగిరెడ్డిపల్లి గ్రామంలో దూసుకెళ్తున్న బ్యాట్ ప్రచారం...

- ఇంటింటికి తిరుగుతూ బ్యాడ్ గుర్తుకు ఓటు వేయమని విస్తృతంగా ప్రచారం..
- కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రవి సురేష్ రెడ్డి
- పచ్చిమట్ల శివరాజ్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా: డిసెంబర్ 08 (జనసముద్రం)





భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో బ్యాట్ గుర్తు సర్పంచ్ అభ్యర్థి రావి సురేష్ రెడ్డి నాగిరెడ్డిపల్లి గ్రామంలో పచ్చమట్ల శివరాజ్ గౌడ్ నేతృత్వంలో విస్తృతంగా చేపట్టిన ప్రచారానికి ఓటర్ల నుంచి విశిష్ట స్పందన కాలినడకన ప్రతి ఇంటి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బ్యాట్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని విస్తృతంగా ప్రచారం గ్రామస్తులు నీరాజనాలు పలుకుతున్నారు. కాంగ్రెస్ పార్టీ బోనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న అభివృద్ధికి భువనగిరి ఎమ్మెల్యే కుమార్ రెడ్డి గ్రామ అభివృద్ధికి డెవలప్ కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటేసి గెలిపించారు రవి సురేష్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి సాగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని బ్యాట్ గుర్తుకు మీ విలువైన ఓటు వేసి నన్ను విజేతగా నిలబడాలని కోరారు. అభివృద్ధి గ్రామ రహదారులు పరిశు భ్రత కాలువలు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా వ్యవస్థ ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు సన్న బియ్యం రేషన్ కార్డులు రైతు భరోసా ఉచిత 200 యూనిట్ల ఉచిత కరెంట్ 500 ల కె సిలిండర్ రావడానికి కృషి చేస్తాను గ్రామాన్ని సస్యశ్యామలంగా ఇలా అనేక సమస్యలు పరిక్షిస్తానని తెలిపారు. ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటానని కుటుంబ సభ్యుడిగా ఉంటానని ప్రతి ఇంటికి అభివృద్ధి ఫలాలు కల్పించాలని దానికోసం కృషి చేస్తానని హామీలు ఇచ్చారు. ఒక్క అవకాశం ఇస్తే నాగిరెడ్డిపల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థి రావి సురేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ సుక్క స్వామి , జి సత్యనారాయణ గ్రామ శాఖ అధ్యక్షుడు కరుణాకర్ బుక్క సురేందర్ రెడ్డి, కాసాని వెంకటేష్, అశోక్ సుఖ వరలక్ష్మి ఇందిర పద్మ నాయకులు వార్డు అభ్యర్థులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలె కాంగ్రెస్ సర్పంచ్ ని గెలిపిస్తాయి

జన సముద్రం తాడ్వాయి ప్రతినిధి దుబాసి సుధాకర్ డిసెంబర్ 08

- ఊరట్టం జీపీ లో ఇంటి ఇంటికి కాంగ్రెస్ ప్రచారం



తాడ్వాయి మండలం ఊరట్టం గ్రామపంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గెలుపు కోసం జోరుగా ప్రచారం జరుగుతుంది ఈరోజు ఊరట్టం కన్నెపల్లి కొత్తూరు అమరావతి కాలనీ లలో సుమారుగా 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటి ఇంటికి తిరుగుతూ సర్పంచ్ అభ్యర్థి గా గొంది సరిత గెలుపు కోసం ప్రచారం చేశారు ఇంటి ఇంటి కి ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఫ్రీ కరెంటు, ఫ్రీ బస్సు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ళు రైతు భరోసా మొదలైన పథకాలు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు చెర్ప రవీందర్, గజ్జెల ప్రసాద్, బోదెబోయిన సమ్మయ్య, రాజయ్య, కిరణ్,రంజిత్ లింగారావ్,చంద్రశేఖర్, వీరమోహన్ రావు రాజశేఖర్, నేతాజీ పులి గోపాల్ గజ్జెల స్వామి లక్ష్మన్, జంపన్న లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# కోతులనడుమ గ్రామంలో దూసుకెళ్తున్న బ్యాట్ ప్రచారం

- కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎర్రోళ్ల రమేష్ (వకీల్)

ఎల్కతుర్తి డిసెంబర్ 08 (జనసముద్రం)



ఎల్కతుర్తి మండలంలోని కోతుల నడుమ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో బ్యాట్ గుర్తు విపరీతమైన ఊపందుకుంది సర్పంచ్ అభ్యర్థి ఎర్రోళ్ల రమేష్ (న్యాయవాది) గ్రామంలో విస్తృతంగా చేపట్టిన ప్రచారానికి ఓటర్ల నుంచి విశిష్ట స్పందన కాలినడకన ప్రతి ఇంటి సందర్శించిన ఎర్రోళ్ల రమేష్ గ్రామస్తులు నీరాజనాలు పలుకుతున్నారు. అభ్యర్థి రమేష్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి పదములో ముందుకు సాగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని బ్యాట్ గుర్తుకు మీ విలువైన ఓటు వేసి నన్ను విజేతగా నిలబడాలని కోరారు. అభివృద్ధి గ్రామ రహదారులు పరిశుభ్రత కాలువలు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా వ్యవస్థ ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు రావడానికి కృషి చేస్తాను గ్రామాన్ని సస్యశ్యామలంగా ఇలా అనేక సమస్యలు పరిక్షిస్తానని తెలిపారు. ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటానని కుటుంబ సభ్యుడిగా ఉంటానని ప్రతి ఇంటికి అభివృద్ధి ఫలాలు కల్పించాలని దానికోసం కృషి చేస్తానని హామీలు ఇచ్చారు. ఒక్క అవకాశం ఇస్తే కోతులనడుమ గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎర్రోళ్ల రమేష్ న్యాయవాది అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అభ్యర్థులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఏఎస్ ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురు

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 8 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్ రెడ్డిమల్ల నర్సయ్య




ఐఏఎస్ ఆమ్రపాలి కి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది గతంలో ఆమ్రపాలిని తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ క్యాట్ ఇచ్చిన ఆదేశాలపై హైకోర్టు స్టే విధించింది క్యాట్ జారీ చేసిన ఈ ఉత్తర్వులను నిలిపివేస్తూ తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది దీంతో ఆమ్రపాలికి కేటాయింపు విషయంలో తాత్కాలికంగా అడ్డంకి ఎదురైంది తదుపరి విచారణ 6 వారాలకు వాయిదా ఈ సందర్భంగా హైకోర్టు ఐఏఎస్ ఆమ్రపాలికి కౌంటర్ ప్రతివాదన దాఖలు చేయాలని సూచించింది అనంతరం ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణను 6 వారాలకు వాయిదా వేస్తున్నట్లు తెలంగాణ హైకోర్టు తెలిపింది హైకోర్టు తాజా ఉత్తర్వులతో ఈ ఐఏఎస్ అధికారిణి కేటాయింపు వ్యవహారం మరోసారి వార్తల్లో నిలిచింది.

# బిఎన్ తిమ్మపురం గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనధృవీకరణ పత్రం తీసుకున్న ఎడ్ల వెంకట్ రెడ్డి

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:





బిఎన్ తిమ్మపురం గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఈ రోజు రిటటర్నింగ్ ఆఫీసర్ నుండి బిఎన్ తిమ్మాపురం గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన ధృవీకరణ పత్రం తీసుకున్న ఎడ్ల వెంకట్ రెడ్డి .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా ఏకగ్రీవ ఎన్నికకు పార్టీలకు అతీతంగా సహకరించిన గ్రామ పెద్దలకు, గ్రామ ప్రజలకు,గ్రామ యువకులకు, అక్కచెల్లెమ్మలకు, అందరికి పేరుపేరునా నా నమస్సుమంజలి తెలియజేస్తున్ననని అన్నారు. ఇక నా తక్షణ కర్తవ్యం ప్రభుత్వ సహకారంతో మన అన్ని రకాల నష్టపరిహారాన్ని రాబట్టడం, మరియు నూతన గ్రామాన్ని అన్నిరకాలుగా అన్ని హంగులతో అభివృద్ధి చేయడమే నా లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. అలాగే వారితోపాటు 2వ వార్డు కవిత, 6వ వార్డు జిన్నా నరసింహా, ఎన్నికయ్యారు.

ఇట్టి కార్యక్రమంలో ఎడ్ల సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మరియు బి ఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఉడుత శారద ఆంజనేయులు, మరియు సమ్మ, మోరే నర్సిరెడ్డి, డొంకేన అశోక్, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాములను పరిశీలించిన జిల్లా కలెక్టర్

జనసముద్రం న్యూస్ కోహెడ డిసెంబర్ 8: (కోహెడ ప్రసాదరావు)




సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ పక్కన గల ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్(ఈవిఎం) గోదాం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె హైమావతి సోమవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్శనలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి సందర్శించారు. ఈవిఎం గోదాం ను ఎన్నికల నియమావళి ప్రకారం తెరిచారు. సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక నియోజకవర్గాల వారీగా మిషన్ లను భద్రపరిచిన ద్వారాలను వాటికున్న సీల్ లను పరిశీలించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలు ప్రకారం అన్ని భద్రత చర్యలు తీసుకుంటున్నామని, గోదాం లోపల, బయట, చుట్టు పరివారం మొత్తం ప్రతిదీ సిసి కెమెరాలో నిక్షిప్తం అవుతాయని రాజకీయ పార్టీ ప్రతినిధులకు కలెక్టర్ తెలిపారు. అనంతరం విజిటర్ వీడియో గ్రఫీ తీశారు.

# మానవత్వం వెల్లు విరిసిన వేళ - పేద అమ్మాయి అంతక్రియలకు

డిసెంబర్ 8సికింద్రాబాద్ జనసముద్రం

**ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు**



మల్కాజిగిరి నియోజ కవర్గం, గౌతమ్ నగర్ డివిజన్ ఇంద్రా నెహ్రు నగర్లో అద్దె ఇంట్లో నివసిస్తున్న నిరుపేదరాలైన పార్వతి కూతురు 11 సంవత్సరాల దీపాలి అనారో గ్యంతో ఆదివారం మరణిం చడం జరిగింది. అంతక్రియలకు చేయడానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని మానవ సేవ మాధవసేవ వాట్సాప్ గ్రూప్ అధ్యక్షుడు కుమ్మరి రాజుకి తెలియజేయడంతో సదరు విషయాన్ని తోటి వాట్సప్ గ్రూప్ సభ్యులకు తెలియజేసి మానవతా దృక్పథంతో జంగాల శ్రీరామ్ యాదవ్, పిట్ల నాగరాజ్, మహమ్మద్ రషీద్ సహకారంతో దీపాలి అంతక్రియలకు 11 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని దీపాలి తండ్రి, సోదరికి అందజేశారు. పుణ్య కార్యానికి సహకారం అందించిన వాట్సాప్ గ్రూప్ సభ్యులకు పలువురు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వాట్సాప్ గ్రూప్ ప్రతినిధిలు మహమ్మద్ రషీద్ తో పాటు బాయమ్మ, మల్లేష్, బువ్వమ్మ, పాల్గొన్నారు.

# గ్రామస్థుల సహకారంతో విజయం సాధిస్తాం

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 08 చేవెళ్ళ నియోజకవర్గం ప్రతినిధి.



మొయినాబాద్ మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మంగళారం యాదయ్య ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ నన్ను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలబెట్టినటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి ముందుగా కృతజ్ఞతలు తెలుపుతున్నానరు.. నా యొక్క అభ్యర్థిత్వాన్ని బలపర్చిన మా యొక్క గ్రామస్తులకు ఎల్లవేళలా ఋణపడి ఉంటానన్నారు.. ఈ యొక్క ఎలక్షన్లో కేటాయించినటువంటి క్రమ సంఖ్య ఒకటి ఉంగరం గుర్తును గుర్తించుకొని ఉంగరం గుర్తుపై ఓటు వేసి నన్ను ఆశీర్వదిస్తారని మనసారా కోరుకుంటున్నాను.. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా ఋణపడి ఉంటానన్నారు..ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# యువతికి శస్త్ర చికిత్స చేసి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడిన డాక్టర్స్ స్రవంతి భవాని లను అభినందించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్

జన సముద్రం న్యూస్ : డిసెంబర్ 8 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )





పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ కు చెందిన ఒక 28 సంవత్సరాల యువతి శనివారం సాయంత్రం తీవ్రమైన కడుపు నొప్పి రక్తస్రావంతో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అడ్మిట్ కావడం జరిగింది. రెండు రోజుల చికిత్స తర్వాత సోమవారం స్కానింగ్ చేసి అండాశయం మెలికపడింది అని గుర్తించి వెంటనే శస్త్ర చికిత్స చేసి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడారు. ఈ శస్త్ర చికిత్స చేసిన డాక్టర్ స్రవంతి , డాక్టర్ భవాని ను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఎలాంటి శస్త్ర చికిత్సలయిన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్నారు కావున ప్రజలందరూ ఈ సేవలను వినియోగించుకోవాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ గుర్తుపై ఒకే చోట ఇద్దరు సర్పంచ్ అభ్యర్థులు...?

**- అసలు అభ్యర్థి ఎవరు...?**
**రెబల్ అభ్యర్థి ఎవరు...?**
**- అయోమయంలో తలలు పట్టుకుంటున్న ఓటర్లు...!**

**పినపాక, డిసెంబర్ 8, జన సముద్రం న్యూస్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలో సుమారు 400 ఓటర్లు ఉన్న సీతారాంపురం పంచాయతీలో విచిత్రమైన పరిస్థితి నెలకొంది. స్థానిక పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ గుర్తుపై ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేశారు. ఒకరిని విత్ డ్రా చేయించగలరని నమ్మకంతో నామినేషన్ వేయించారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక పెద్దలు ఊహించని విధంగా ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ విత్ డ్రా చేసుకోకుండా బరిలో నిలిచారు. అసలు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఎవరు....? రెబల్ అభ్యర్థి ఎవరు...? అనేది అర్థం కాక తల్లులు పట్టుకుంటున్నారు. సర్పంచ్ అభ్యర్థులుగా కాటిబోయిన అనిత, నాలి అనిత అభ్యర్థులు పోటీలో నిలబడటం స్థానిక ఓటర్లను అయోమయానికి గురిచేస్తుంది. స్థానిక నేతలు ఎటువంటి చొరవ చూపకపోవడం మూలాన ఈ పరిస్థితి నెలకొన్నదని స్థానిక ఓటర్లు చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం ప్రచారాలు ముమ్మరంగా కొనసాగుతున్న వేళ పార్టీ నాయకుల ఫోటోలతో బ్యానర్లు కొట్టించటం, కరపత్రాలను పంచటం వలన స్థానిక ఓటర్లను అయోమయానికి గురి చేసే పరిస్థితి నెలకొంది. ఇంత జరుగుతున్నా కూడా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టి సారించకపోవడం మూలాన ఈ పరిస్థితి నెలకొన్నదని, పంచాయతీ ఎన్నికల అనంతరం వెలువడే తుది ఫలితాల్లో ఊహించని ఫలితాన్ని చవిచూసినట్లయితే ఆ పరిణామాలకు ఎవరు బాధ్యత తీసుకుంటారని దీనిపై ఎవరూ చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు దారితీస్తుంది. ఇకనైనా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, స్థానిక పార్టీ పెద్దలు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని దిద్దుబాటు చర్యలు చేపట్టాలని, పార్టీ అభ్యర్థి ఎవరో అనేది తేల్చాలని లేని పక్షంలో పార్టీ తీవ్ర నష్టాన్ని చవిచూస్తుందని కాంగ్రెస్ కార్యకర్తలు, సీతారాంపురం పంచాయతీ ఓటర్లు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిచినప్పుడే సంక్షేమ ఫలాలు మరింత ప్రజలకు అందుతాయి.
## బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు ప్రోత్నక్ ప్రమోద్ కుమార్





భువనగిరి మండలం నమాత్ పల్లి గ్రామంలో సోమవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ వార్డ్ సభ్యులు గెలవాలని సర్పంచ్ అభ్యర్థి ఎల్లాముల శాలిని జంగయ్య యాదవ్ ని, వార్డు సభ్యులను

గెలిపించాలని గ్రామంలో ప్రచారం నిర్వహించారు. బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల్లో ఆరు గ్యారెంటీల తో పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువవుతున్నాయి. ఉచిత బస్సు, సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ప్రభుత్వ ఉద్యోగాలు ఇంకా అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం ప్రవేశపెట్టబడుతుందని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచులు వార్డు సభ్యులు గెలిచినప్పుడే గ్రామం మరింత అభివృద్ధి జరుగుతుందని మన స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సహకారంతో మరింత అభివృద్ధి చేసుకోగలుగుతామని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించినట్లయితే ప్రభుత్వం మరింత దృఢ సంకల్పంతో పనిచేస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నరసింహ, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి కాంగ్రెస్ జిల్లా నాయకులు పిట్టల బాలరాజ్ ఒడిచర్ల కృష్ణ యాదవ్, హీరేకర్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఎల్లముల జంగయ్య యాదవ్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు పట్ట బాలకృష్ణ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు వార్డు మెంబర్ అభ్యర్థులు వెంకటేశం, కొండాపురం రామచంద్రయ్య, జిట్ట కొండల్, జిట్ట వెంకట్ రెడ్డి, బబ్బురి ఇందిర, ఎల్లంల శిరీష, ఐత రాజు సావిత్రమ్మ నాయకులు సురుపంగ నర్సింహా, సురుపంగ జంగయ్య బబ్బురి వెంకటేశం. బండి మహేష్ మరి కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఈ వి ఎం గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు,

**●మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 8, 2025:**





ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల ఈ వి ఎం గోదామును మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పోలీసు సిబ్బంది సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు చేపట్టడంతో పాటు 24 గంటలు సి.సి. కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. భద్రత సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎల్కతుర్తి లో పోలీసుల విస్తృత తనిఖీలు

**●ఓటర్లను ప్రలోభపెట్టే ప్రయత్నాలపై కఠిన చర్యలు**
**●సి ఐ పులి రమేష్ ఆద్వర్యంలో తనిఖీలు**

**ఎల్కతుర్తి డిసెంబర్ 8(జనసముద్రం)**





ఎల్కతుర్తి మండలం కేంద్రంలో సోమవారం గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని ఎల్కతుర్తి మండల పరిధిలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఎల్కతుర్తి అంబేద్కర్ సర్కిల్ వద్ద సీఐ పులి రమేష్ ఆధ్వర్యంలో భారీగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలపై కఠిన తనిఖీలు నిర్వహించారు. కార్లు, ఆటోలు, వ్యాన్లు, బస్సులు తదితర వాహనాలను ఆపి సవివరంగా దర్యాప్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఏ. ప్రవీణ్ కుమార్, వంగర ఎస్ఐ తదితర పోలీసులు పాల్గొన్నారు. ఎన్నికల విధుల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నిఘా కొనసాగిస్తున్నామని అధికారులు తెలిపారు. అక్రమంగా నగదు, మద్యం, విలువైన వస్తువుల రవాణా, ఓటర్లను ప్రలోభపెట్టే ప్రయత్నాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ఇలాంటి తనిఖీలు మరింత ముమ్మరం చేయనున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# నసం కృష్ణ ను భారీ మెజారిటీ తో గెలిపించాలి

**●ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి ప్రచారం..**
**●పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్**

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**





భువనగిరి మండలంలోని బండ సోమారం గ్రామం లో ప్రచారం కార్యక్రమం లో పాల్గున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడు తు రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు క్రింద 110 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం జరిగింది అని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలు అండగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయి అని తెలిపారు ఈ కార్యక్రమం మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్. ఈరాపాక నర్సింహా సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు పడిగేలా ప్రదీప్ బింగి నరేష్ తదితరులు పాల్గున్నారు.

# కాల్వపల్లిలో జోరందుకున్న స్థానిక ఎన్నికల ప్రచారం.....

**జాన సముద్రంతాడ్వాయి ప్రతినిధి దుబాసి సుధాకర్ 08 .12.2025**




ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం......కాల్వపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి కోరగట్ల సృజన - వెంకన్న గార్ల కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్తిస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు......గ్రామ బొడ్రాయి దగ్గర కొబ్బరికాయ కొట్టి ఇంటింటి ప్రచారం ప్రారంభించడం జరిగినది మంత్రీ వర్యులు సీతక్క ఆశీర్వాదంతో జోరుగా కొనసాగుతున్న ప్రచారం. కాల్వపల్లి సర్పంచ్ అభ్యర్థి కోరగట్ల సృజన - వెంకన్న గార్ల గెలుపు తథ్యం....మండలంలోని కాల్వపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన కోరగట్ల సృజన - వెంకన్న గార్ల కత్తెర గుర్తుకు ఓటు వేయాలని గడప గడపకు ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు....ప్రచారంలో భాగంగా కాల్వపల్లి గ్రామ ప్రజలు సర్పంచ్ అభ్యర్థి కోరగట్ల సృజన - వెంకన్న గార్లకు ప్రజలు ఎక్కడికెళ్లినా బ్రహ్మరథం పడుతున్నారు....అధికార పార్టీ కి ఓటే ద్దాం , కాల్వపల్లి గ్రామ అభివృద్ధికి ఓటేద్దాం అనే నినాదంతో ప్రజల ముందుకు వెళుతూ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న

# పోనకల్ మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలలో మేనిఫెస్టో లేని సర్పంచ్ అభ్యర్థులు

**●అసలు పట్టణ కేంద్రాన్ని ఏరకంగా అభివృద్ధి చేస్తారో తెలియక అయోమయంలో పోనకల్ ఓటర్లు ప్రజలు**

**ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ డిసెంబర్ 08**




ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండలం పొనకల్ పట్టణ కేంద్రంలో స్థానిక ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా సర్పంచ్ అభ్యర్థులు ఇప్పటివరకు పట్టణ కేంద్రాన్ని ఏరకంగా అభివృద్ధి చేస్తారో ఓటర్లకు ప్రజలకు తెలియజేయక పోవడంతో పట్టణ ప్రజలు అయోమయంలో ఉన్నారు.

పొనకల్ సర్పంచ్ అభ్యర్థులను ఇద్దరు ఇంతకుముందు మాజీ సర్పంచులే అయినప్పటికీ వారు గతంలో చేసిన అభివృద్ధిని చెప్పుకోక పోవడం మళ్లీ ఎం అభివృద్ధి చేస్తారో తెలియ జేయకపోవడం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

గతంలో కూడా ఇలాంటి మేనిఫెస్టో లేకుండా అధికారంలోకి వచ్చిన సర్పంచులు ఈసారి కూడా ఎలాంటి మేనిఫెస్టో లేకుండా రావడం పట్టణ ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది ఇప్పటికైనా వారు పొనకల్ పట్టణాన్నిఎలా అభివృద్ధి చేస్తారో తెలియజేయాలని పట్టణ ఓటర్లు గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# ఏకగ్రీవంగా ఎన్నికైన వీరాపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**జగిత్యాల డిసెంబర్ 08 జన సముద్రం జిల్లా ప్రతినిధి**



జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారిని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన వీరాపూర్ గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన దిండిగాల గంగవ్వ రామస్వామి,ఉప సర్పంచ్ నర్సరెడ్డి వార్డు సభ్యులు. ఈ సందర్భంగా నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి,అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,ఇంతియాజ్,చెట్పల్లి సుధాకర్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద కుర్మపల్లె గ్రామ సర్పంచ్ ఏకగ్రీవం

**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**



మండలంలోని పెద్ద కుర్మపల్లె గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన మావురం సుగుణ దామోదర్ రెడ్డి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారిని కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో కలవగా వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రాబోవు రోజుల్లో గ్రామాభివృద్ధికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఏకగ్రీవానికి సహకరించిన గ్రామ ప్రజల ఋణం తీర్చుకునేలా గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దాలని సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, గొల్లె సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పులను ప్రశ్నిస్తే దాడులు చేయడం సరికాదు

# రాయచోటిలో ప్రజాస్వామ్యం పై ముసుగు దొంగల దాడులు

**●వైఎస్ఆర్ సీపీ వారిపై దాడి చేసిన నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలి**

రాయచోటి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 8





అధికార పార్టీ తప్పులను ప్రశ్నించిన వారిపై దాడులా చేయడం ఏంటని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రాయచోటిలో వైఎస్ఆర్ సీపీ వర్గీయులపై జరుగుతున్న దాడులపై సోమవారం రాయచోటి లోని ఎస్ పి కార్యాలయానికి వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ ఆకేపాటి అమరనాధ రెడ్డి లు వెళ్లి ఎస్ పి ధీరజ్ కునుబిల్లికి వినతి పత్రం సమర్పించి, పూర్తి విషయాలను వివరించారు. అనంతరం మీడియాతో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం బీసీ నాయకుడు విజయభాస్కర్‌పై జరిగిన పాశవిక దాడి రాయచోటి పరిస్థితులపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.దాడి చేసి, తీవ్రమైన గాయాలతో పడిపోయిన మనిషి ఫోటోలు తీసుకుని పరారయిన నిందితుల చర్య దారుణమన్నారు.

## బిసి లనే టార్గెట్ చేసుకుని దాడులు...

ఇది ఒక వ్యక్తిపై దాడి కాదు ఇది ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని చేపడుతున్న రాజకీయ దాడుల పరంపర. ప్రజల్లో భయపెట్టే వాతావరణం సృష్టించడం లక్ష్యం. ఈ రీతిలో ఓ మనిషిని హింసించడం ఎంతవరకు న్యాయం?" అని ప్రశ్నించారు.తాజా ఘటనలపై జిల్లా ఎస్పీకి వివరంగా ఫిర్యాదు చేసినట్లుఆయన చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ నేత వండాడి వెంకటేశ్వర్ల ఇంటిపై దాడి,జడ్పిటిసి రమాదేవి,మాజీ ఎంపీపీ రెడ్డెయ్య ఇంటిపై దాడి జరిగిందని, అలాగే మైనారిటీ కౌన్సిలర్ల పై దాడులు జరిగాయన్నారు. తరచూ జరుగుతున్న హింసా ఘటనలకు ఇప్పటివరకు ఒకరు కూడా అరెస్టు కాకపోవడం విచారకరమని అన్నారు. వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులపై దాడులు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు.

ముసుగులు వేసుకుని దాడులు చేయడయ కూటమి ప్రభుత్వానికి ఇదే రాజకీయమా?ముసుగుల విధానం ఏంటి? ముఖం దాచుకుని దాడులు చేయడం ఏమిటి? ఇలా బెదిరిస్తే మేము భయపడతామా?" అని శ్రీకాంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రజల గొంతును అణగదొక్కడానికి బలప్రయోగం చేసుకోవడం ప్రజాస్వామ్య పరాభవమని అన్నారు.చట్టాన్ని నమ్ముతున్నాం కానీ నమ్మకం కోల్పోయే పరిస్థితి రాకూడదుఎస్పీతో జరిగిన సమావేశంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టుగా తెలిపారు. సంయమనంతో ఉన్నాం కానీ నమ్మకం కోల్పోయే పరిస్థితులు వస్తే మేమూ స్పందించాల్సిందే" అని శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు.

## ముసుగులు వేసుకుని దాడులు చేస్తున్న వారి బండారం బయటపడాలి..

భవిష్యత్తులో ఎవ్వరైనా ఇలాంటి దాడులు చేయాలనే ఆలోచన కూడా రాకుండానిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలనిశ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. దాడులు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ పి హామీ ఇచ్చారు: ఆకేపాటి అమరనాధ రెడ్డి మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ చేపట్టిన వైఎస్ఆర్ సీపి రచ్చబండ కోటిసంతకాలు పూర్తయిన ప్రతులును ప్రతి నియోజక వర్గ కేంద్రంలో 10 వ తేదీన జెండా ఊపి,జిల్లా కేంద్రానికి పంపడం జరుగుతుందని వైఎస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ ఆకేపాటి అమరనాధ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రం నుంచి 15 వ తేదీన విజయవాడ లోని వైఎస్ఆర్ సిపి కేంద్ర కార్యాలయానికి పంపడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి వచ్చిన ప్రతులును 17 వ తేదీన గవర్నర్ కు వైఎస్ఆర్ సిపి అధినేత జగన్ అందచేయడం జరుగుతుందన్నారు.రాయచోటి లో బిసి నాయకుడు విజయ భాస్కర్ పై జరిగిన దాడిని మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి,తదితర నాయకులతో కలసి ఎస్ పి కి పిర్యాదు చేశామని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఎస్ పి హామీ ఇచ్చారన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, గాలివీడు మండల వైఎస్ఆర్ సిపి కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లె మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య, వైఎస్ఆర్‌సీపీ రాయచోటి పట్టణ అధ్యక్షుడు నవాజ్, వైఎస్ఆర్ సీపీ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,గాలివీడు మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్, కౌన్సిలర్లు కొలిమి చాన్ బాష, షబ్బీర్, గౌస్ ఖాన్, మహేష్ రెడ్డి, ఆల్తాఫ్, సుగవాసి శ్యామ్, మేధావుల ఫోరమ్ కన్వీనర్ జానం రవీంద్ర యాదవ్,అన్నా సలీం, జి ఎం డి ఇర్షాద్, కొత్తిమీర ప్రసాద్, జెసిఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి,వాసుదేవ రెడ్డి, ట్రేడ్ యూనియన్ చిన్న సంజీవయ్య, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, బీసీ సెల్ కన్వీనర్ నాగరాజు యాదవ్, పేయల శివశంకర యాదవ్, మైనారిటీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నవాజ్ క్రిష్, మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి, జిల్లా మైనారిటీ కార్యదర్శి నియాజ్, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు నరేష్ స్వామి, బీసీ యువజన నాయకుడు రమేష్, శాలివాహన సంఘ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర, సురేష్ రెడ్డి, గజేంద్రరెడ్డి, రాచపల్లె మహేశ్వర రెడ్డి,ఖలీల్, బార్ సిద్దారెడ్డి, అమీర్,జావీద్ మల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పల్నాడులో అమృత ఆరోగ్య పథకం ప్రారంభం

**●45 మంది అనాథ పిల్లలకు 'అమృత ఆరోగ్యశ్రీ' కార్డులను అందజేసిన కలెక్టర్ కృతిక శుక్లా**

జనసముద్రంన్యూస్,పల్నాడు జిల్లా, నర్సరావుపేట డిసెంబర్ 8



ఏపీ రాష్ట్ర లోని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అనాథలు, నిరాశ్రయులకు ఉచిత వైద్య సేవలు అందించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'అమృత ఆరోగ్య పథకం' (డా. ఎన్.టీ.ఆర్. వైద్య సేవ పథకం)ను విస్తరించారు. సోమవారం జిల్లాలోని శిశు గృహ సంరక్షణ కేంద్రాల్లో (చైల్డ్ కేర్ సెంటర్లు) ఉంటున్న 45 మంది అనాథ పిల్లలకు 'అమృత ఆరోగ్యశ్రీ' కార్డులను అందజేశారు.

## ప్రధాన వివరాలు...

డాక్టర్ ఎన్.టీ.ఆర్. వైద్య సేవ పథకం (ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన ఆరోగ్య బీమా పథకం)ను 'అమృత ఆరోగ్య పథకం'గా పునర్నామకరణ చేసి, అనాథలు, నిరాశ్రయులు, వృద్ధులు, దివ్యాంగులు వంటి అణగారిన వర్గాలకు విస్తరించారు. ఈ కార్డులతో ప్రతి బెనిఫిషియరీకి సంవత్సరానికి రూ. 2.50 లక్షల వరకు ఉచిత చికిత్స అందుబాటులోకి వస్తుంది. ఇది 1,500కి పైగా వైద్య పరీక్షలు, శస్త్రచికిత్సలు, క్యాన్సర్ చికిత్స, కిడ్నీ లేదా గుండె సంబంధిత సమస్యలకు వర్తిస్తుంది.

## జిల్లా స్థాయి లో

పల్నాడు జిల్లాలో ఈ పథకం అమలుకు మొదటి దశగా, శిశు గృహాల్లో ఉంటున్న 45 మంది అనాథ పిల్లలకు కార్డులు పంపిణీ చేశారు. ఈ పిల్లలు వివిధ చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, గురుకులాలు, శిశు సంరక్షణ కేంద్రాల నుంచి ఎంపిక చేయబడ్డారు. కలెక్టర్ కృతికా శుక్లా పిల్లలతో మాట్లాడుతూ ప్రభుత్వం వారి ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుకు పూర్తి మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు.

అక్టోబర్ 8, 2025న ప్రకటించినట్లుగా రాష్ట్రవ్యాప్తంగా 1,113 మంది అధికారులకు (ప్రస్తుతం 2,812 మంది బెనిఫిషియరీలతో) ఈ పథకం విస్తరణ జరుగుతోంది. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'పేదలకు పాలిటిక్స్ కాదు, పాలసీస్' అనే సంకల్పంలో భాగం. ఇప్పటికే రాష్ట్రంలో 3 కోట్ల మందికి పైగా ఆరోగ్యశ్రీ కవరేజ్ ఉంది.

## ప్రయోజనాలు..

ఉచిత చికిత్స అమలు అవుతుంది. ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో రూ. 2.50 లక్షల వరకు కవరేజ్ చేస్తుంది. గుండె, క్యాన్సర్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్, న్యూరో సర్జరీలు మొదలైనవి ఉన్నాయి. ఆధార్, రేషన్ కార్డ్ ఆధారంగా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చు.ఈ పథకం అమలుతో పల్నాడు జిల్లాలోని అనాథ పిల్లలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనే అవకాశం తగ్గుతుందని, వారి భవిష్యత్తు మెరుగ్గా ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

# మన టిడిపి యాప్ టాపరలును సన్మానించిన మండల అధ్యక్షుడు మదన్మోహన్

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 8




లక్కిరెడ్డిపల్లి టౌన్ లోని తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు మన టీడీపీ లో వినియోగంలో పార్టీ నుంచి వచ్చే కంటెంట్ ను ఎప్పటికప్పుడు సోషల్ మాధ్యమాల్లో ఫేస్బుక్ ట్విట్టర్ ఇంస్టాగ్రామ్ వంటి అన్ని సోషల్ మాధ్యమాల్లో షేర్ చేస్తూ ప్రజలకు చేరవేస్తూ రాష్ట్రస్థాయిలో మన టిడిపి యాప్ లో టాపర్ లుగా నిలిచి అంతేకాకుండా మై టిడిపి ఆప్ లో డోర్ టు డోర్ ప్రోగ్రాం లో100%చేసి మండల స్థాయిలో మొదటిలో నిలిచిన మండ్ల రామాంజనేయులు మరియు బాలే పెద్ద రెడ్డి యాదవ్ లు టీడీపీ లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షులు యనమల మదన్మోహన్ దృశ్యాలవతో సన్మానించి భవిష్యత్తులో ఇంకా ఈ కార్యక్రమాలను బాధ్యతగా ముందుకు తీసుకెళ్లాలని వీళ్లే కాకుండా పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని తెలియజేశాడు

రామాంజనేయులు పెద్దారెడ్డయ్య యాదవ్ లు ను ఉద్దేశించి మదన్ మోహన్ మాట్లాడుతూ...

ఇద్దరు టిడిపి కార్యకర్తగా పార్టీ బలోపేతానికి కృషి చేసి, పార్టీలో నాయకులు గా ఎదిగారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో వారి తమ్ముడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తో అదేవిధంగా నాతో మరియు మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలతో క్రమశిక్షణ గల విలువలతో మెలుగుతున్నారని తెలిపారు.

సన్మానించిన వారిలో మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫినాయక్ క్లస్టర్ ఇంచార్జ్ శంఖారాపు జయరాం గారు,సర్పంచ్ లక్ష్మీనారాయణ, కేశవయ్య, బత్తిన దేవేంద్ర రెడ్డి, యాగంటి సుధీర్ కుమార్, డీలర్ అన్వర్ భాష, తెలుగు యువత పకీరయ్య, శివ మోహన్ నాయుడు, అబ్దుల్ రజాక్ , ఆవులు కుంట రమణ, తుమ్మల శ్రీధర్,టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు,

# మండలంలో పోలీసులు వివిధ గ్రామ వీధులలో కవాతు నిర్వహించారు. ఓటర్లు భయభ్రాంతులకు ప్రలోభలకు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోండి




జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

భువనగిరి మండలంలోని వివిధ

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని గ్రామాలలో పోలీసుల కవాతు

భువనగిరి రూరల్ లో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని తుక్కాపురం మరియు బండసోమారం గ్రామాలలో సిఐ చంద్రబాబు సర్ ఆధ్వర్యంలో భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ అనిల్ కుమార్ మరియు వారి సిబ్బంది గ్రామ వీధులలో కవాతు నిర్వహించారు. ఓటర్లు భయబ్రాంతులకు లోను కాకుండా, ప్రలోభలకు లోనుకాకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సిఐ మరియు ఎస్ ఐ సూచించారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థిని పరామర్శించిన జన్నారం మండల కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముజాఫర్

**మాజీ జడ్పిటిసి పంకజ**

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ డిసెంబర్ 08



జన్నారం మండలం మొర్రిగూడెం గ్రామ సర్పంచి అభ్యర్థి కామెర రాజు చంద్రశేఖర్ మంగళవారం రోజున మీటింగ్ వెళ్తున్న సమయంలో పైడిపల్లి హనుమాన్ టెంపుల్ సమీపంలో ప్రమాదంలో గాయాలు కావడంతో ఈ విషయం తెలుసుకున్న జన్నారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి పంకజ వారి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి,




**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 8, 2025: మంచిర్యాల

జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఈ నెల 9వ తేదీన తలపెట్టిన తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9వ తేదీన ఉదయం 10 గంటలకు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అధికారులు, అనధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# వంకగడ్డ హరిజనవాడ సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం. యనమల మదన్మోహన్.

**లకిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 8**

లక్కిరెడ్డిపల్లె మండలంలోని మద్దిలేవుల గ్రామంలోని వంకగడ్డ హరిజనవాడ సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదన్మోహన్ పేర్కొన్నారు.సోమవారం ఆయన ఒంకగడ్డ హరిజనవాడకు వెళ్లి సమస్యలు పై దృష్టి సారించారు ఈ సందర్భంగా కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో సరైన త్రాగునీటి సమస్య లేదని ఉన్న బోరులో నీరు లో ఫ్లోరైడ్ 70% ఉందని అయినా కూడా ఈ నీరే తాగడం వల్ల చాలామంది రోగాల పాలై ప్రాణాలు కోల్పోతున్నారని గ్రామస్తులు మదన్మోహన్ దృష్టికి



తీసుకెళ్లారు.అంతేకాకుండా గ్రామములోకి సరైన రోడ్డు లేదని కంకర్రాలతో కూడిన దారి పక్కా గృహాలు ఒకటేమిటి సమస్యల్లో ఉన్న ఈ గ్రామాన్ని అంతో ఇంత అభివృద్ధి చేయాలని గ్రామస్తులు మదన్మోహన్ ను కోరారు.గ్రామానికి మెయిన్ రోడ్డు నుండి సిమెంట్ రోడ్డు పక్కాగ్రహాలు సమస్యలు మంత్రి దృష్టి తీసుకెళ్లి పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యాడ్ చైర్మన్ డాక్టర్ ఎస్ ఎండి షఫీ నాయక్,మద్దిరేవుల సింగల్ విండో అధ్యక్షుడు



దేవేందర్ రెడ్డి,రాష్ట్ర బీసీ కార్యనిర్వహణ కార్యదర్శి శంకరపు జయరాం, మద్దిరేవుల టిడిపి నాయకుడు బాబుల్ రెడ్డి,జిల్లా దళిత ఐక్యవేదిక అధ్యక్షుడు ఓబులేసు,గన్మెన్ రాజు,కావలి ఆంజనేయులు, సుధీర్,సర్పంచ్ లక్ష్మినారాయణ, కేశవులు, చిన్న గంగయ్య,బోనాల ధన, మళ్ళీ,పక్కిరయ్య, డీలర్ అమీర్, కుళాయిప్ప, వెంకటరమణ,టిడిపి మండల ఉపాధ్యక్షుడు సెల్లు శ్రీనివాస్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు

## జిల్లా వ్యాప్తంగా విస్తృత వాహన తనిఖీలు.నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలే

**రాయచోటి జనసముద్రం డిసెంబర్ 08:**

అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నియంత్రణను బలోపేతం చేయడానికి జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఆదివారం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. రోడ్లపై అప్రమత్తత, నిబంధనల అమలు, ప్రమాదాల నివారణ లక్ష్యంగా ఈ డ్రైవ్ చేపట్టినట్లు అధికారులు తెలిపారు.ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీటుబెల్ట్ పెట్టుకోవాలని సూచించారు.మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదకరమని, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.వాహనం నడిపేటప్పుడు



మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని సూచించారు.వాహన పత్రాలు ు లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ ు ఎప్పుడూ వెంట పెట్టుకోవాలని అధికారులు తెలిపారు.రోడ్లపై అధిక వేగం ప్రాణాంతకం అవుతుందని, స్పీడ్ లిమిట్ పాటించాలని వాహనదారులను కోరారు.ట్రాఫిక్ సిగ్నల్స్ను ఉల్లంఘించే వారి పై వెంటనే చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టంచేశారు.వాహనాల్లో తప్పుడు నంబర్ ప్లేట్లు, మార్పులు చేసిన సైలెన్సర్లు, పెద్ద శబ్దం ఉన్న హారన్స్ వాడరాదని సూచించారు.ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ నిషేధమని, దీనిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టామని తెలిపారు.మైనర్లు వాహనం నడిపితే వాహన ఓనర్లపై, తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు."ప్రజల ప్రాణ భద్రతే మాకు ప్రాధాన్యం. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు. అందరూ నియమాలు కచ్చితంగా పాటించాలని పోలీసు అధికారులు విజ్ఞప్తి" చేశారు

## ద్వారకాతిరుమలలో సహకార సంఘం ఉద్యోగుల ధర్నా.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 8 ద్వారకాతిరుమల.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు తమ దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు నేపద్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ జే ఏ సి పిలుపు మేరకు ద్వారకాతిరుమల డిసిసిబి బ్యాంక్ వద్ద సహకార సంఘం ఉద్యోగులు ధర్నా చేపట్టారు. పిఎసిఎస్ ఉద్యోగులందరికీ జీవో నెం. 36 ప్రకారం " పే స్కేల్ "మరియు "మానవ వనరుల "విధానాన్ని తక్షణమే అమలు



చేయాలని 2019 తర్వాత చేరిన ఉద్యోగుల సేవలను క్రమబద్ధీకరించాలి. రెగ్యులర్ గా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పదవీ విరమణ వయస్సును 60 నుండి 62 సంవత్సరాలకు పెంచాలని ఉద్యోగులకు కనీసం ?5 లక్షల ఆరోగ్య బీమా కల్పించాలని గ్రాట్యుటీ పరిమితులను పెంచాలి.2019 మరియు 2024 కి సంబంధించిన పెండింగ్లో ఉన్న పే రివిజన్లను అమలు చేయాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సహకార సంఘాలను నిర్వీర్యం చేసే ప్రభుత్వ చర్యలను ఆపాలని వాటిని బలోపేతం చేయాలని నినాదాలు చేశారు. రైతులకు ప్రతి సంవత్సరం వారు చెల్లించిన షేరు ధనం పై డివిడెంట్ లేదా 6 శాతం వడ్డీ ఇవ్వాలని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కెపాసిటీ టు పే నిబంధనలు లేకుండా ఉద్యోగులకు జీతభత్యాలు చెల్లించాలని సీనియారిటీ ప్రాతిపదికన ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

## సమాచార హక్కు చట్టం 2005 పై ర్యాలీ.. అవగాహన కల్పించిన తహసిల్దార్, ఎంపీడీవో...

**ఏలూరు జిల్లా, పోలవరం మండలం, జనసముద్రం న్యూస్ డిసెంబర్9( ప్రతినిధి సురేష్)**

పోలవరం మండలం కార్నిల్ పురంలో సమాచార హక్కు చట్టం 2005 పై మండల మహిళా సమైక్య ఏపీఎం జేమ్స్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎదురుగా పోలవరం ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ బాబు, తహసిల్దార్ సాయి రాజు, ఎంఈఓ సత్యనారాయణ, జి ఎస్ డబ్ల్యు ఎస్ అధికారిని తాతి విజయ కుమారి పాల్గొని సమాచార హక్కు చట్టం 2005 పై ప్రజలకు



అవగాహన కల్పించారు.భారత పౌరులకు ప్రభుత్వ రికార్డులు, సమాచారాన్ని పొందే హక్కును చట్టం కల్పించిందని సమాచార హక్కు చట్టం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకొని సక్రమమైన మార్గంలో ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ సాయి రాజు సూచించారు.సమాచార హక్కు చట్టం 2005 వచ్చి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేపట్టడం జరిగిందని

ప్రతి చట్టాన్ని ప్రతి పౌరుడు తెలుసుకొని జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలని ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ యు రాజారావు, మండల పరిషత్, రెవిన్యూ , సచివాలయం ,మహిళా సమైక్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు ఎపిఎంపై డ్వాక్రా మహిళల ఫిర్యాదు...

**ఏలూరు జిల్లా, పోలవరం జన సముద్రం న్యూస్ డిసెంబర్9 ( ప్రతినిధి )**

డ్వాక్రా మహిళల పట్ల పోలవరం మండల వెలుగు కార్యాలయ ఎపిఎం దురుస్తుగా ప్రవర్తించారని మహిళలను కించపరిచేలా వ్యవహరించారని సోమవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద తహశీల్దారు బి సాయిరాజు కి డ్వాక్రా మహిళలు ఫిర్యాదు చేసి వినతి పత్రం అందజేశారు. మండలంలో స్థానిక బిసి కాలనీ మహబూబ్ సుబాని స్వయం సహాయక సంఘం సభ్యులు స్త్రీనిధి సొమ్ముల మంజూరు కోసం ఎపిఎం సంతకం కోసం వెలుగు కార్యాలయానికి వెళితే, గంటల తరబడి జాప్యం చేసి తమను అవమానపరిచి, ఆత్మగౌరవం దెబ్బతినేలా మాట్లాడారని ఎపిఎంపై ఆరోపణలు చేశారు. డ్వాక్రా మహిళలపై ఆయన ప్రవర్తించిన తీరుపై, నిర్లక్ష్యపు ధోరణిపై, మహిళలను కించపరిచే



విధానంపై, గతంలో ఆయన పని చేసి వచ్చిన మండలంలో ఆయన ప్రవర్తన విధానాలపై విచారణ జరిపి తమకు తగిన న్యాయం చేయాలని తహశీల్దారుని కోరారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సభ్యులు షేక్ ఫాతిమున్నిసా, అడపా నాగేశ్వరి, షేక్ బిబి,షేక్ మల్లిక,సయ్యద్ అన్సారి, షంషాద్, పీరానీ, పీరున్నిసా తదితరులు పాల్గొన్నారు.

## చందుపట్ల గ్రామం ఉత్తమ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా....

### నిత్యం ఈ మధ్యలో ఉంటూ గ్రామ సేవ చేస్తా...
### పద్మశాలి సంఘం అధ్యక్షుడు బింగి బిక్షపతి..

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**



భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాలతో,భువనగిరి మండలం చందుపట్ల,గ్రామ సర్పంచ్ అభ్యర్థినిచిన్నం కృష్ణవేణి వెంకటేష్ గారి కత్తెర గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని జిల్లా గ్రంథాలయం చైర్మన్ అవేస్ చిస్తీ ప్రచారం నిర్వహించడం జరిగింది. అదే విధంగా కృష్ణ వేణి మాట్లాడుతూ సర్పంచ్ గా గెలిచిన తరువాత చందుపట్ల గ్రామాన్ని ఎమ్మెల్యే కుంభం సహకారం నిధులతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు నిత్యం ఈ మధ్యలో ఉంటూ గ్రామ సేవ చేస్తా... ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారం మన గ్రామానికి ఆదర్శ గ్రామం గా తీర్చిదిద్దుతామణి నన్ను సర్పంచ్ గా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సురేష్ కంటి సురేష్ జమ్ముల జాంగిర్, మాయ రవి దంతూరి సత్తయ్య, సుబ్బూర్ మహేందర్, మాయ దానయ్య, పాశం నవీన్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కు తీర్చుకున్న తెదేపా మాజీ జడ్పిటిసి లక్ష్మీ రమణి.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 8 ద్వారకాతిరుమల.**



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే ద్వారకాతిరుమల నుంచి సింహాచలం వరకు కాలినడకన వస్తానని ద్వారకా తిరుమల మాజీ జెడ్పిటిసి సభ్యురాలు మొగతడకల లక్ష్మీ రమణి మొక్కుకున్నారు. ఈ మేరకు ఆమె నవంబర్ 25 న ఉదయం ద్వారకా తిరుమల లో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని పాదయాత్ర ప్రారంభించి 13 రోజుల పాటు పాదయాత్ర పూర్తి చేసుకుని సోమవారం ఉదయం సింహాచలం క్షేత్రాన్ని చేరుకున్నారు. అనంతరం మొగతడకల శ్రీనివాసరావు , లక్ష్మీ రమణి దంపతులు కుటుంబ సమేతంగా శ్రీ వరాహ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు . వారికి ఆలయ అధికారులు ఆలయ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు, స్వామివారి తీర్థ ప్రసాదాలను ,శేష వస్త్రాన్ని సమర్పించారు.

## కంబాల ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం ఘనంగా లక్ష్మి గణపతి హోమం.

**గోకవరం జన సముద్రం న్యూస్ డిసెంబర్ 08:**

సంకష్టహర చతుర్థి పర్వదినం సందర్భంగా గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావుచే, అర్చకులు డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ లక్ష్మీ గణపతి హోమాన్ని, సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రజలందరూ ఎల్లప్పుడూ సుఖ, సంతోషాలతో జీవించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ఏటా పాడి పంటలు బాగా పండాలని, అన్నదాతలు, వ్యాపారస్తులు, కార్మికులు, కర్షకులు, అన్ని రంగాల వారు, ఆయురారోగ్యాలతో ఉండాలనే సంకల్పంతో ప్రతి నెల లోక కళ్యాణార్థం లక్ష్మి గణపతి హోమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, కంబాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## తెదేపా మండల పార్టీ అధ్యక్షుల శిక్షణ ఇచ్చిన ఎమ్మెల్యే మద్దిపాటి.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 8 ద్వారకా తిరుమల.**

మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం లో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సోమవారం మండల పార్టీ అధ్యక్షులకు ప్రజల మనస్సులు గెలుచుకునే విధంగా పనిచేయాలి.ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. స్థానిక ప్రజలతో అనుబంధం ఏర్పరచుకోవాలి. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలన్నారు.



## ఒంటిమిట్టను కడప జిల్లాలోని ఉంచాలి – ఊరూరా ఆటో ప్రచారం ప్రారంభం


### ఒంటిమిట్ట జేఏసీ ఆధ్వర్యంలో ప్రజల్లో చైతన్యం విస్తృత స్పందన




**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ డిసెంబర్ 8:**
ఒంటిమిట్టమండలాన్నికడపజిల్లాలోనేకొనసాగించాలంటూ ఒంటిమిట్ట జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం నుంచి ఊరూరా ఆటో ప్రచారం ప్రారంభమైంది. మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో ఆటోలపై మైక్‌లద్వారానినాదాలుచేస్తూప్రజలనుచైతన్యపరుస్తున్నారు. “ఒంటిమిట్ట కడపదే – రాయచోటిలో కలపొద్దు”, “చరిత్ర ఉన్న మండలాన్ని విడగొట్టొద్దు”, “ప్రజల అభిప్రాయం గౌరవించాలి” అంటూ నినాదాలు చేస్తున్నారు. ఒంటిమిట్ట జేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రజల అభిప్రాయానికి వ్యతిరేకంగా ఎలాంటి నిర్ణయం తీసుకున్నా సహించబోమని స్పష్టం చేశారు. అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ఆటో ప్రచారం కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాల్లో కొనసాగిస్తామని జేఏసీ ప్రకటించింది. ఆటో ప్రచారంలో ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు సంఘ వైస్ చైర్మన్ కట్టా యాదయ్య.

## జేఏసీకి తెలుగుదేశం పార్టీ పూర్తి మద్దతు – కొమరా వెంకట నరసయ్య

### రిలే నిరాహార దీక్షలకు మద్దతు ప్రకటించిన టీడీపీ – రేపటి నుంచి ప్రత్యక్ష కార్యాచరణ




**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 8 :**
ఒంటిమిట్ట, సిద్ధపటం మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో సాగుతున్న ఉద్యమానికి తెలుగుదేశం పార్టీ పూర్తి మద్దతు ప్రకటించినట్లు టీడీపీ నాయకుడు కొమరా వెంకట నరసయ్య తెలిపారు. ఈ మేరకు జరుగుతున్న రిలే నిరాహార దీక్షలను సందర్శించి పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు.
ఒంటిమిట్ట, సిద్ధపటం మండలాల ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం గౌరవించాలని, చారిత్రక, భౌగోళిక, సాంస్కృతిక అనుబంధాలను పరిగణలోకి తీసుకొని ఒంటిమిట్ట, సిద్ధపటం మండలాలను కడప జిల్లాలోనే విలీనం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.
రేపటి నుంచి తెలుగుదేశం పార్టీ తరఫున ప్రత్యక్ష కార్యాచరణ ప్రారంభిస్తామని, దీక్షల్లో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొంటారని కొమరా వెంకట నరసయ్య వెల్లడించారు. గ్రామగ్రామాన ప్రజలను చైతన్యవంతం చేసి, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా కార్యక్రమాలు నిర్వహించనున్నామని స్పష్టంచేశారు. మీ మండలాల సమస్యలపరిష్కారంకోసంకృషిచేయమనిమంత్రిమండపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచించారు అన్నారు.

## బ్రహ్మనందపురం తండా గ్రామంలో నిర్వహించనున్న ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 08**



Dr. M. Sudhakar, State NSS Officer, State NSS Cell

Prof. V. Divyathejomuuthy, Coordinator, NSS Cell, Achraya Nagarjuna University

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, రాష్ట్ర ఎన్ ఎస్ ఎస్ అధికారి డా. ఎమ్. సుధాకర్ ఆధ్వర్యంలో, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త ప్రొఫెసర్ వి.దివ్య తేజో మూర్తి సమన్వయంతో, 2025 డిసెంబర్ 10 నుండి 16 వరకు బ్రహ్మనందాపురం తండా గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం నిర్వహించబడనుంది. ఈ శిబిరంలో, ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల నుండి 50 ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లను ప్రత్యేకంగా ఎంపిక చేసి పాల్గొననున్నారు.
ఈ వాలంటీర్లు గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, పర్యావరణ సంరక్షణ, ఆరోగ్యం, విద్య, గ్రామ శుభ్రత కార్యక్రమాలు వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొననున్నారు. శిబిరం యొక్క అధ్యక్షత డా. ఎస్. నయీమ్ బాను ఏపీ ర్ డి సి ప్రిన్సిపాల్ నిర్వహించనున్నారు, మరియు శిబిరం సమన్వయానికి డా. ఎస్. కె. మొహమ్మద్ భాషా, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, ఏపీ ఆర్ డి సి మార్గదర్శకులుగా వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వి .దివ్య తేజో మూర్తి మాట్లాడుతూ, “ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు తమ సమయాన్ని సమాజానికి అంకితం చేస్తే, వారి సేవలు గ్రామ అభివృద్ధిలో మరియు సామాజిక సౌహార్దం పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి,” అని చెప్పారు. ఎన్ ఎస్ ఎస్ శిబిరం ద్వారా ఏపీ ఆర్ డి సి ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు గ్రామంలోని ప్రజలతో కలిసి అనేక శుభ్రప్రవర్తనలకు ఆధారభూతంగా నిలబడతారని, గ్రామ అభివృద్ధికి ఈ శిబిరం గణనీయమైన మార్పును తీసుకురాబోతుందని డా. ఎమ్. సుధాకర్ తెలిపారు.

## ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు పరిష్కరించాలి.:-ఎమ్మెల్యే అమిలినేని.



**కుందుర్పి డిసెంబర్ 08,జనసముద్రంన్యూస్:**
ప్రజలు తమ సమస్యలతో వస్తే వాటిని అధికారులు వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు..నేడు ప్రజావేదికలో పలు కాలనీలకు చెందిన మహిళలు తమ సమస్యలను ఎమ్మెల్యే అమిలినేనిసురేంద్రబాబుఎమ్మెల్యేదృష్టికి తీసుకువచ్చారు. .నార్తు ఉన్నత పాఠశాల సమీపంలో కాలనీకి రోడ్డు లేక ఇబ్బంది పడుతున్నామని, బలిజ కల్యాణమంటపం వెనుక విద్యుత్ లైను లేక ఇబ్బంది పడుతున్నామని మహిళలు విన్నవించగా వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ ఏఈకి ఫోన్ చేసి బలిజ కల్యాణమంటపం వెనుక కాలనీకి విద్యుత్ సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే విద్యుత్ వైర్లు లాగి, అవసరం ఉంటే ఒక ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు..

## ఉద్బవ్-2025లో మెరిసిన కొయ్యూరు ఏకలవ్య విద్యార్థులు



**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.డిసెంబర్, తేది 8**
డిసెంబర్ 3,4,5 తేదీల్లో విజయవాడ కె.ఎల్. విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఉద్బవ్ 2025 జాతీయ స్థాయి సాంస్కృతికోత్సవంలో కొయ్యూరు ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి అందరి ప్రశంసలు అందుకున్నారు.
కొయ్యూరు మండలం బాలారం ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూల్ జట్టు వివిధ సాంస్కృతిక విభాగాల్లో పాల్గొని ఆకట్టుకునే ప్రదర్శనలు ఇచ్చి ద్వితీయ స్థానం సాధించడం విశేషం. జాతీయ స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.
విద్యార్థుల ప్రతిభ రాష్ట్రానికి,జిల్లాకి గర్వకారణంగా నిలిచిందని ఇ.ఎమ్.ఆర్. స్కూల్ ప్రిన్సిపాల్ డా.సతీష్ కుమార్ తెలిపారు.

## ఒంటిమిట్ట కోసం ఉధృతమవుతున్న ఉద్యమం

- రాయచోటి వద్దు కడప ముద్దు
- మూడో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు





**ఒంటిమిట్ట , జనసముద్రం న్యూస్, డిసెంబర్ 8:**
ఒంటిమిట్టను కడప జిల్లాలోనే కొనసాగించాలి.. రాయచోటిని జిల్లా కేంద్రంగా ప్రకటించే ప్రతిపాదనను వెంటనే రద్దు చేయాలి.. అంటూ ఒంటిమిట్ట జేఏసీ ఆధ్వర్యంలో ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరుకున్నాయి. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొనడంతో ఉద్యమం రోజు రోజుకు ఉధృత రూపం దాల్చుతోంది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి దీక్షలో పాల్గొంటున్న వారితో కలిసి నిలబడి సంఘీభావం తెలుపుతున్నారు.
. మూడవ రోజు సోమవారం రాజనాల రమేష్, వి నరసింహులు, గఫూర్ రెహమాన్, ఎం రవిశంకర్, బి గోవింద్, పెద్ద సుబ్బయ్య, మలేష్ యాదవ్, కే ఈశ్వరయ్య, మల్లయ్య, బుజ్జి బాబు తదితరులు దీక్ష తీసుకున్నారు. ఉదయం నుంచే దీక్షా ప్రాంగణంలో కూర్చుని మౌనంగా, క్రమశిక్షణతో నిరసన కొనసాగించారు. వీరిని చూసి స్థానిక ప్రజలు, యువత, పెద్ద సంఖ్యలో తరలివచ్చి ధైర్యం చెబుతూ వారికి మద్దతు పలికారు.

**సంఘీభావం తెలిపిన నాయకులు**
ఈ దీక్షా శిబిరాన్నిగజ్జల నర్సింహారెడ్డి , ఎస్వి రమణ, అడ్వకేట్ రామదాసు, పాటూరు గంగిరెడ్డి, కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, గెడ్డం నాగేశ్వర్ రెడ్డి, నరసన్న గారి పల్లి ఈశ్వరయ్య , భాను ప్రకాష్ రాజు , రఘురాం రెడ్డి అలాగే సిద్ధవటం మండలం నుంచి పుత్త రామచంద్రయ్య, చంద్రలు సందర్శించి దీక్షలో పాల్గొన్న వారిని అభినందించారు.
వారు మాట్లాడుతూ, ఒంటిమిట్టకు కడప జిల్లాతో చారిత్రక, సాంస్కృతిక, పరిపాలనా పరమైన బలమైన అనుబంధం ఉందని, దాన్ని విస్మరించి తీసుకునే ఏ నిర్ణయమైనా ప్రజావ్యతిరేకమేనని స్పష్టం చేశారు. ఒంటిమిట్ట ప్రజల న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం గౌరవించాల్సిందేనని వారు హెచ్చరించారు.

**నినాదాలతో దద్దరిల్లిన దీక్షా శిబిరం**
దీక్షా ప్రాంతమంతా ‘వద్దురా వద్దురా రాయచోటి వద్దురాఒంటిమిట్ట కడప జిల్లాకే కావాలి‘, ‘ప్రజల మాటే తుది తీర్పు‘ వంటి నినాదాలతో మార్మోగింది. ఈ నినాదాలు విన్న ప్రతి ఒక్కరి గుండెల్లో ఒంటిమిట్ట పట్ల ఉన్న అనుబంధం, ఆవేదన స్పష్టంగా కనిపించింది. ఈ ఉద్యమం ఇక వ్యక్తిగతమైంది కాదని, సామూహిక ప్రజా ఉద్యమంగా మారిందని పరిసర ప్రాంతాల్లో చర్చ జరుగుతోంది.

**డిమాండ్లు నెరవేర్చే వరకు పోరాటం**
జేఏసీ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన వచ్చేవరకు ఈ రిలే నిరాహార దీక్షలు ఆగవని తెలిపారు.
అవసరమైతే రాస్తారోకోలు, బంద్‌లు, మహాధర్నాలు వంటి తదుపరి దశ ఉద్యమాలకు కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టంచేశారు. ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలు ఎట్టి పరిస్థితుల్లోనూ కడప జిల్లాలోనే కొనసాగాలని తమ లక్ష్యమని, ప్రజలే తమ బలమని వారు ధీమా వ్యక్తం చేశారు. అలాకానిపక్షంలో రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని స్పష్టమైన డిమాండ్ చేశారు.

## అంబేద్కర్ పార్క్ సెంటర్ లో ట్రాఫిక్ ఇబ్బందులను నివారించేందుకు స్థానిక ఏఎస్ఐ రమేష్ బాబు ప్రత్యేక చొరవ



**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 8**
పల్నాడు జిల్లాలోని మాచర్ల పట్టణం లో ప్రతి రోజు అత్యంత రద్దీ కూడలి అయిన అంబేద్కర్ పార్క్ సెంటర్ వద్ద వాహనదారులకు, పాదచారులకు ఏర్పడుతున్నట్రాఫిక్ ఇబ్బందులను నివారించేందుకు స్థానిక ఏఎస్ఐ (అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్) రమేష్ బాబు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. నిత్యం పర్యవేక్షిస్తూ, అవాంతరాలు లేకుండా వాహనాల రాకపోకలనుక్రమబద్ధీకరిస్తుండడంతోప్రయాణికులు ఊపిరి పీల్చుకుంటున్నారు.
రద్దీకి కారణాలు, పరిష్కార మార్గాలు
పార్క్ సెంటర్‌లో ప్రధాన రహదారులతో పాటు, సమీపంలోని వాణిజ్య సముదాయాలు, ఆటో స్టాండ్‌లు ఉండటం వలన ఉదయం, సాయంత్రం వేళల్లో రద్దీ విపరీతంగా ఉంటుంది. సరైన సిగ్నల్ వ్యవస్థ లేకపోవడం, కొన్నిసార్లు నిబంధనలు పాటించకుండా వాహనాలను ఎక్కడపడితే అక్కడ నిలపడంవలన తరచూట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి.
ఈ సమస్యలను గుర్తించిన ఏఎస్ఐ రమేష్ బాబు, ట్రాఫిక్ సిబ్బందితో కలిసి నిరంతరం కూడలి వద్ద అందుబాటులో ఉంటున్నారు.

**క్షేత్రస్థాయి పర్యవేక్షణ:**
రోజువారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని, వాహనాల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, ఏమాత్రం ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూస్తున్నారు.
**క్రమబద్ధీకరణ:** ముఖ్యంగా బస్సులు, ఆటోలు స్టాండ్‌ల వద్దే ఆగేలా చూస్తూ, ప్రధాన రహదారిపై అడ్డంగానిలపకుండాతగినచర్యలుతీసుకుంటున్నారు.

**అవగాహన కార్యక్రమాలు:**
నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులకు జరిమానాలు విధించడంతో పాటు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నారు. దీంతో వాహనదారులు కూడా నిబంధనలు పాటించేందుకు ముందుకు వస్తున్నారు.
ఏఎస్ఐ రమేష్ బాబు వ్యక్తిగత చొరవతో ట్రాఫిక్ సమస్యలు చాలావరకు పరిష్కారమయ్యాయని, ముఖ్యంగా అత్యవసర పనులు ఉన్నవారు త్వరగా గమ్యస్థానాలకు చేరుకోగలుగుతున్నారని స్థానిక వ్యాపారులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## భూసార పరీక్ష మరియు ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు






**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 08**
భుసారా పరీక్ష మరియు ప్రాముఖ్యత పై పాఠశాల ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు మట్టి ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం
విజయపూరి సౌత్ సోషల్ వెల్ఫేర్ స్కూల్, నందు మాచర్ల మండలంలోని విజయపురి సౌత్ గ్రామంలోని వెల్ఫేర్ స్కూల్ లో, సాయిల్ హెల్త్ ఫెర్టిలిటీ స్కీంమరియు పి ఎమ్ ఆర్ వి కే వై - సాయిల్ హెల్త్ కార్డ్ ప్రోగ్రాం క్రింద, మట్టీ ఆరోగ్యం మరియు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించబడింది.
ఈ కార్యక్రమాన్ని ఏ ఎం సి సాయిల్ టెస్టింగ్ ల్యాబ్,పల్నాడు జిల్లా సమన్వయంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 8వ మరియు 9వ తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధానంగా మట్టి ఆరోగ్యం ప్రాముఖ్యత, సేంద్రీయ పదార్థాల వినియోగం, జీవ స్రవంతుల సంరక్షణ, మట్టీ జీవితత్వం పెంపొందించే పద్ధతుల గురించి వివరించారు.

**సేంద్రీయ వ్యవసాయం ప్రాముఖ్యత:** రసాయన వినియోగం లేకుండా పంటల సాగు చేయడం ద్వారామానవఆరోగ్యం,పర్యావరణంరక్షించబడుతుంది. మట్టిలో జీవాలు (సూక్ష్మజీవులు) పెరిగి మట్టి లోపలి పోషకాలు మెరుగుపడతాయి.
నేల ఉత్పాదకత సహజంగా పెరుగుతుంది, దీర్ఘకాలంలోరైతులకులాభదాయకంగా మారుతుంది.
మట్టీ ఆరోగ్యం ప్రాముఖ్యత: ఆరోగ్యకరమైన మట్టీ వల్ల పంటలకు కావలసిన పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి. మట్టీ గట్టిదనం, నీరు నిల్వ చేసే సామర్థ్యం పెరుగుతుంది. పంటల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఈ కార్యక్రమంలో , పి యాకోబు ఏవో ఎస్ టి ఎల్, ఎం అరుణ ఏవో డి ఆర్సి , గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్ షేక్ జాస్మిన్ మరియు స్కూల్ సిబ్బంది అయిన ఇంచార్జి ప్రిన్సిపాల్ పి.సునీత మరియు ఉపాధ్యాయులు బయాలజికల్ సైన్స్ జి.సునీత , కెమిస్ట్రీ కె. సరళ , ఇతర సిబ్బంది ఎస్.కె. షఫ్రీరీనిస, ఎన్ . సరళ, పి .నాగమణి
వీరు విద్యార్థులకు ప్రాథమికంగా సేంద్రీయ వ్యవసాయాన్ని ఎలా అమలు చేయాలో, మట్టీ నమూనాలను ఎలా సేకరించాలో ప్రాక్టికల్ గానే చూపించి అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ప్రకృతిసమ్మత వ్యవసాయ పద్ధతులపై ఆసక్తిని కలిగించడంతో పాటు,పర్యావరణపరిరక్షణపై చైతన్యం కలిగించింది.



## కొయ్యూరు & రేవళ్లు సచివాలయాలను సందర్శించిన డిప్యూటీ ఎంపీడీవో.


కొయ్యూరు,జనసముద్రం న్యూస్.డిసెంబర్,తేది 8

జిఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవో సోమవారం కొయ్యూరు మరియు రేవళ్ళు సచివాలయాలను సందర్శించారు.

ఈ సందర్భంగా సచివాలయాల్లో సిబ్బంది హాజరు పట్టిక,మూమెంట్ రిజిస్టర్‌తో పాటు ఇతర రిజిస్టర్లను పరిశీలించారు.

ఉద్యోగులు సమయపాలన పాటించడం అత్యంత అవసరం అని ఆయన సూచించారు.

ప్రజలకు అందించే సేవలు ఏవీ ఆలస్యం కాకుండా సకాలంలో అందించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.



ప్రజా సేవలలో పారదర్శకత మరియు సమయపాలనపై దృష్టిపెట్టాలని,గ్రామస్థులకుమెరుగైనసేవలుఅందించడమే తమ లక్ష్యమని డిప్యూటీ ఎంపీడీవో తెలిపారు.

## కొత్తపల్లి గ్రామంలో రహదారి సమస్యపై గ్రామస్తుల ఆవేదన.



కొయ్యూరు జనసముద్రం న్యూస్.డిసెంబర్,తేది8

అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం అంతాడ పంచాయతీ పరిధిలోగల కొత్తపల్లి గ్రామంలో సుమారు 12 కుటుంబాలు తీవ్ర రహదారి సమస్యను ఎదుర్కొంటున్నాయి.

గ్రామంలోని చివరి నివాస ప్రాంతాల వరకు రోడ్ లేకపోవడంతో గ్రామస్తులు పంట పొలాలకు సంబంధించిన కాలువపై నడుస్తూ మెయిన్ రోడ్డుకు చేరుకోవాల్సిన కష్ట పరిస్థితి నెలకొంది.మెయిన్ రోడ్డులోని పంట కాలువ వంతెన నుంచి చివరి నివాసం గల ధూళి లక్ష్మి ఇంటి వరకు ఇరువైపులా డ్రైనేజీలు నిర్మించి, పైన సిమెంట్ ర్యాంప్‌లు వేసి రహదారి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఈ సమస్యను ఎన్నో రోజులుగా ఎదుర్కొంటున్నామని, అయినా ఇప్పటికీ పరిష్కారం లభించలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో టిడిపి పార్టీ యువ నాయకుడు, అంతాడ పంచాయతీ టిడిపి యూనిట్ ఇన్‌చార్జ్ సుంకరి బాలకృష్ణ గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.గ్రామస్తుల కష్టాలను గుర్తించిన ఆయన ఈ సమస్యను ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు మరియు టిడిపి పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

గ్రామస్థులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యను వివరిస్తూ, రహదారి అవసరమైన ప్రదేశాన్ని సుంకరి బాలకృష్ణకు ప్రత్యక్షంగా చూపించారు.



## రేపు మండలానికి టీడీపీ జిల్లా ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి రాక

కొయ్యూరు,జనసముద్రం న్యూస్.డిసెంబర్, తేది 8

కొయ్యూరు మండలంలో ఈ నెల 10వ తేదీ (బుధవారం)నిర్వహించనున్న వాటర్ షెడ్ మహోత్సవ కార్యక్రమానికి పాడేరు నియోజకవర్గ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కూటమికి చెందిన నాయకులు,మహిళలు,కార్యకర్తలు సహా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని ఘనవిజయం చేయాలని కొయ్యూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు కోరారు.

## ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్ట్ కు జి.అబ్రహం

దొనకొండ డిసెంబర్ 8 జనసముద్రం :

చండీగర్ లో జరుగుతున్న నేషనల్ సోషల్ ఆర్గనైజేషన్ ఇన్స్టిట్యూట్ మీట్ లో ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా దొనకొండకు చెందిన జాయ్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ గుడిమెట్ల అబ్రహం ఆహ్వానం లభించింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున వివిధ అభివృద్ధి పనులపై ప్రజెంటేషన్ తెలియజేయడం జరిగింది.

విభావాని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ ఎస్ పి రాజీవ్ జాయ్ ఫౌండేషన్ తరుపున గ్రామాల్లో చేస్తున్న అవగాహన సదస్సులను దీని ద్వారా రాష్ట్రానికి సంబంధించిన అంశాలను ప్రస్తావించి అభినందించారు.







## బుద్ధవనం సందర్శించిన దక్షిణాసియా దేశాల రాయబారులు.

## బుద్ధవనం తమను ఆకట్టుకుంది,దక్షిణ ఆసియా దేశాల అంబాసిడర్లు

జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 08

తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్ లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధవనం వారసత్వ థీమ్ పార్క్ తమను ఎంతో ఆకట్టుకుందని దక్షిణాసియా దేశాల రాయబారులు అన్నారు.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పాల్గొనటానికి వచ్చిన ప్రతినిధులు మలేషియా హై కమిషనర్ ముజఫర్ షాబిన్ ముస్తఫా, నేపాల్ రాయబారి డాక్టర్ శంకర్ ప్రసాద్ శర్మ, భూటాన్ రాయబారి మేజర్ జనరల్ వెట్ సోప్ నాంగ్యెల్, థాయిలాండ్ రాయబారి చావనార్ట్ తంగ్ సుపంత్, ఆమె కార్యదర్శి రుచీ సింగ్ సోమవారం నాడు బుద్ధ వనాని

సందర్శించారని బుద్ధ వనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా బుద్ధవనం ఎంట్రన్స్ ప్లాజా వద్ద వారికి తెలంగాణ సాంప్రదాయ ప్రకారం కోలాటం డప్పుల నృత్యాలమధ్య స్వాగతం పలికారు. బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య బౌద్ధ శాలువాలతో పుష్పగుచాలతో వారిని ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాయబార్ల బృందం బుద్ధ చరిత వనంలోని బుద్ధ పాదాల వద్ద, మహా స్తూపం లోని ఆచార్య నాగార్జున విగ్రహం వద్ద పుష్పాంజలి సమర్పించారు. అనంతరం సమావేశ మందిరంలో బుద్ధ వనములో నిర్మాణంలో ఉన్న బుద్దిస్ట్ డిజిటల్ ఎక్స్పీరియన్స్ మ్యూజియాన్ని, తెలంగాణలో బౌద్ధ వారసత్వం పై వీడియోలను వారు వీక్షించారు. బుద్ధవనం ప్రత్యేకతల గురించి ప్లీచ్ ఇండియా





ఫౌండేషన్ సీఈవో బౌద్ధ విషయ నిపుణులు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి వారికి వివరించారు. మహా స్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో సికింద్రాబాద్ మహేంద్ర హిల్స్ లోని మహాబోధి బుద్ధ విహార సంచాలకులు బుద్ధ పాల ప్రత్యేక బౌద్ధ ప్రార్థనలు నిర్వహించిన అనంతరం బుద్ధవనం సందర్శించిన రాయబారులను ఆశీర్వదించారు.

బుద్ధవనం లోని వివిధ విభాగాలను సందర్శించిన రాయబారులుమాట్లాడుతూఇంతపెద్ద మహాస్థూపాన్ని, దాని చుట్టూ ఉన్న వేలాది శిల్పాలను,ఎన్ని రకాల స్థూపాల నమూనాలను శ్రీలంక బుద్ధుని శిల్పాన్ని, జాతక కథ శిల్పాలను ఒక్కచోట చూడడం గొప్ప విషయమని వారు అన్నారు.1700 సంవత్సరాల తర్వాత అమరావతి శిల్పకలకు మళ్లీ ప్రాణం పోశారనిమహా స్తూపం అంతర్భాగంలోని అలంకరణ తమ ఎంతో ఆకట్టుకుందని

ఈ సందర్భంగా వారు తెలంగాణ ప్రభుత్వాన్ని కొనియాడారు. అనంతరం విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న వీరికి తెలంగాణ టూరిజం హోటల్స్ జిఎం నాథన్, ఏ జి ఎం జంగయ్య రాయబార్ల బృందానికి ఘనంగా స్వాగతం పలికారు. అటు తర్వాత సుందరంగా అలంకరించిన తెలంగాణ టూరిజం లాంచీలో నాగార్జునసాగర్ జలాశయంలో విహరించారు.

ఈ కార్యక్రమంలో బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన,ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర బుద్ధవనం ఆర్ట్ మరియు ప్రమోషన్స్ మేనేజర్ శ్యామసుందర్రావు, లాంచీ యూనిట్ మేనేజర్ హరి, విజయ విహార్ మేనేజర్ కిరణ్, స్థానిక సీఐ శ్రీను నాయక్, ఎస్ఐ ముత్తయ్య,, పెద్దవూర ఎస్సై ప్రసాద్ నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ వేణు, రెవెన్యూ ప్రోటోకాల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## అరాచకం నుంచి అభివృద్ధి వైపు



- సాగర్ పర్యాటక ప్రాంత అభివృద్ధి పై జూలకంటి మార్క్
- భయం గుప్పిట్లో నుంచి ప్రశాంతంగా నాగార్జున సాగర్

జనసముద్రం న్యూస్ ,
పల్నాడు జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 08

విజయపురిసౌత్: నాగార్జునుడు నడయాడిన విజయపురిసౌత్ ప్రాంతం ప్రశాంత కు మారుపేరుగా నిలుస్తుంది.అయితే గత వైసిపి ప్రభుత్వం లో పాలకులు పర్యాటక ప్రాంతమైన నాగార్జున సాగర్, విజయపురిసౌత్ ను రావణ క్రాష్టంగా మార్చి వేధింపులు సాధింపులకు గురి చేసిన సంఘటనను ఇప్పటికీ స్థానికులు మరువలేక పోతున్నారు.ఎదురు ప్రశ్నిస్తే అక్రమ కేసులు,ఇళ్లకు తాగునీరు,విద్యుత్ సరఫరానిలిపివేయిస్తూ,భౌతిక దాడులకు గురి చేస్తూ భయాందోళన సృష్టించారు.

అక్రమ గ్రానైట్,గంజాయి,భూముల కబ్జాలు, కిడ్నాపులు,అక్రమ తెలంగాణా మద్యం తో కోట్లాది రూపాయలు పోగేసుకొని కన్నుమిన్ను కనపడకుండా యథేచ్ఛగా రెచ్చిపోయారు.అప్పట్లో పోలీస్ స్టేషన్ లోనే వైసీపీ నేతలు మద్యం పార్టీలు చేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయంటే అరాచకం ఏవిధంగా







రాజ్యమేలిందో ఊహించుకోవచ్చు.మాచర్ల లో టీడీపీ ఎమ్మెల్యే గా బ్రహ్మారెడ్డి గెలుపొందగానే అరాచకానికి పాల్పడ్డ శక్తులు సాగర్ వదిలి తెలంగాణ రాష్ట్రానికి పారిపోయారు.ఏడాదిన్నర గడిచిన అనంతరం ఇప్పుడిప్పుడే అజ్ఞాతం వీడుతున్నారు.

**అభివృద్ధి దిశగా సాగర్ పర్యాటక ప్రాంతం ..**

గత 15 ఏళ్లుగా అభివృద్ధి కి నోచుకోని పర్యాటక ప్రాంతమైన విజయపురి సౌత్ ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి గెలుపుతో అరాచకం నుంచి అభివృద్ధి బాట పట్టింది. నాగార్జున సాగర్ టూరిజం అభివృద్ధి కి 25 కోట్లు,ఎత్తిపోతలజిప్‌లైన్,జిప్‌సైకిల్ నిర్మాణం, నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కాలనీ రహదారులకు 5 కోట్లు,జలసిరి పథకం కింద ఇంటింటికీ తాగునీటి పథకానికి 1200 కోట్లతో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

గత వైసీపీ ప్రభుత్వం లో అభివృద్ధి కి నోచుకోని మాచర్ల-సాగర్ వయా కొత్తపల్లి రహదారికి రూ.31 కోట్లు కేటాయించారు.నూతన రహదారి పనులు ఆలస్యం కావడంతో ఆ రహదారికి 11 కీ.మీ మేర తక్షణ మరమ్మతులకు 5 కోట్లు కేటాయించారు.సాగర్ ప్రాజెక్టు కాలనీ కి కేటాయించిన రూ.5 కోట్ల నిధులలో రూ.2.6 కోట్లను సాగర్ డ్యామ్ నిర్మాణ సమయం నుంచి సుమారు 6 దశాబ్దాలుగా అభివృద్ధి కి నోచుకోని సాగర్ క్యాంపు మత్యకారుల కాలనీ లో 2.5 కీమీ మేర నూతన సీసీ రోడ్లకు కేటాయించడం తోరహదారినిర్మాణపనులుశరవేగంగాజరుగుతున్నాయి.అలాగే గతంలో నిర్వీర్యం గా మారిన ఏఎ టూరిజం లాంచీ స్టేషన్ లో మూడు లాంచీలను పూర్తి స్తాయిలోకి అందుబాటులోకి తీసుకువచ్చారు. రెండు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న ఆర్టీఏ చెక్ పోస్ట్ ను తొలగించడంతో పర్యాటక ప్రాంతానికి సందర్శకులు పెరిగారు.సాగర్ వద్ద టెంట్ సిటీ నిర్మాణం కోసం 5 ఎకరాల భూమిని అధికారులు పరిశీలించారు.

ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి కృషితో ప్రత్యేక పంచాయితీ గా విజయపురిసౌత్ రూపొందుద్దికుంటున్న నేపథ్యంలో కాలనీ వాసుల కళ నెరవేరబోతుంది.

జూలకంటి బ్రహ్మారెడ్డి ఎమ్మెల్యే గా గెలిచిన ఏడాదిన్నర కాలంలోనే పర్యాటక ప్రాంతం అభివృద్ధి పథంలోకిరావడంతో స్థానికులతో పాటు పర్యాటకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి గెలుపు తో పర్యాటక ప్రాంతమైన నాగార్జున సాగర్ లో భయానకవాతావరణంవీడి ప్రశాంతత నెలకొనడంతో పాటు అభివృద్ధి పరుగులు పెడుతోందని కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిచినప్పుడే సంక్షేమ ఫలాలు మరింత ప్రజలకు అందుతాయి.

## బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు ప్రోత్నక్ ప్రమోద్ కుమార్







జనసముద్రం న్యూస్ ,,డిసెంబర్ 08

భువనగిరి మండలం నమాత్ పల్లి గ్రామంలో సోమవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ వార్డ్ సభ్యులు గెలవాలని సర్పంచ్ అభ్యర్థి ఎల్లాముల శాలిని జంగయ్య యాదవ్ ని, వార్డు సభ్యలను గెలిపించాలని గ్రామంలో ప్రచారం నిర్వహించారు.

బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల్లో ఆరు గ్యారెంటీల తో పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువవుతున్నాయి. ఉచిత బస్సు, సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ప్రభుత్వ ఉద్యోగాలు ఇంకా అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం ప్రవేశపెట్టబడుతుందని ఆయన గుర్తు చేశారు.

అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచులు వార్డు సభ్యులు గెలిచినప్పుడే గ్రామం మరింత అభివృద్ధి జరుగుతుందని మన స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సహకారంతో మరింత అభివృద్ధి చేసుకోగలుగుతామని తెలిపారు.

ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించినట్లయితే ప్రభుత్వం మరింత దృఢ సంకల్పంతో పనిచేస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నరసింహ, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి కాంగ్రెస్ జిల్లా నాయకులు పిట్టల బాలరాజ్ ఒడిచర్ల కృష్ణ యాదవ్, హీరేకర్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఎల్లముల జంగయ్య యాదవ్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు పట్ట బాలకృష్ణ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు వార్డు మెంబర్ అభ్యర్థులు వెంకటేశం, కొండాపురం రామచంద్రయ్య, జిట్ట కొండల్, జిట్ట వెంకట్ రెడ్డి, బబ్బురి ఇందిర, ఎల్లంల శిరీష, ఐత రాజు సావిత్రమ్మ నాయకులు సురుపంగ నర్సింహా, సురుపంగ జంగయ్య బబ్బురి వెంకటేశం. బండి మహేష్మరి కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.